
అభ్యుదయం

The Pride of Telugu national daily

RNI: TEL TEL /2019/12836



Wanted Reporters

తెలుగు రాష్ట్రాల్లో
నియోజక వర్గాల వారిగా
విలేఖరులు కావలెను

తెలంగాణ :- 9700026263
ఆంధ్రప్రదేశ్:- 9885426263

పబ్లిషర్ : హైదరాబాద్, గురువారం 31-12-2020 సంపుటి :1 సంచిక :05, ఎడిటర్ : ఆనంద్ రావు పేజీలు : 8 వెల : 3-00

చైనాతో చర్చలు
ఎటూ తేలలేదు

- భారత్-చైనా చర్చలపై
కుండబద్దలుకొట్టిన రాజ్‌నాథ్ సింగ్
- బలగాలను కొనసాగిస్తాం!



అభ్యుదయం,న్యూఢిల్లీ,డిసెంబర్30 వాస్తవాధీన రేఖ వెంబడి నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులను తగ్గించేంద ుకు ఇండియా, చైనా మధ్య మిలిటరీ, దౌత్య స్థాయి చర్చలు అర్థవంతమైన పరిష్కారం ఇవ్వలేదని అన్నారు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్. ప్రస్తుతం తూర్పు లఢాక్‌లో పరిస్థితులు అలాగే ఉన్నాయని చెప్పారు. ప్రముఖ వార్తా సంస్థ ఏఎన్ఐకి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఉద్రిక్తతలు కొనసాగుతున్నందున సరిహద్దులో బలగాలను ఉపసంహరించే అవకాశం లేదని కూడా రాజ్‌నాథ్ స్పష్టం చేశారు. ఇండియా-చైనా సరిహద్దు వ్యవహారాలపై వర్కింగ్ మెకానిజం ఫర్ కన్సల్టేషన్ అండ్ కోఆర్డినేషన్ (డబ్ల్యూఎంసీసీ) సమావేశాన్ని ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. ఈ నెల మొదట్లో రెండు దేశాల మధ్య వర్చువల్ సమావేశం జరిగింది. అతి త్వరలోనే మరో రౌండ్ మిలిటరీ చర్చలు జరగనున్నట్లు కూడా ఆయన వెల్లడించారు. చైనా, ఇండియా మధ్య ఉద్రిక్తతలను తగ్గించేందుకు చర్చలు జరుగుతున్న మాట నిజమే. మిలిటరీ, దౌత్య స్థాయిలలో ఈ చర్చలు జరుగుతున్నాయి. కానీ ఇప్పటి వరకూ అవి ఫలించలేదు అని రాజ్‌నాథ్ అన్నారు. ఇప్పుడున్న పరిస్థితులే కొనసాగితే బలగాలను తగ్గించే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. చైనా వైపు కూడా బలగాలు తగ్గే అవకాశాలు లేవని తాను భావిస్తున్నట్లు చెప్పారు. అయితే చర్చలు సానుకూల ఫలితాలను ఇస్తాయన్న ఆశాభావం ఆయన వ్యక్తం చేశారు. చర్చల్లో ఏ అంశాలపై చర్చించాలో నిర్ణయించేందుకు రెండు దేశాల మధ్య హాట్‌లైన్ సందేశాలు కొనసాగుతున్నాయని చెప్పారు.

దాదాపు 95శాతం హామీలు అమలుచేశాం: జగన్

అభ్యుదయం,విజయనగరం: రాష్ట్రంలో ఆస్తి, స్థిరాస్తిని అందించే మహాయజ్ఞం చేపట్టామని.. దీంతో రాష్ట్రంలో సంక్రాంతి పండుగ ముందే వచ్చిందని ఏపీ సీఎం జగన్ అన్నారు. రా ష్ట్రంలోని అర్హులందరికీ ఇళ్ల పట్టాలు పంపిణీ చేసే కార్యక్రమంలో భాగంగా సీఎం ఇవాళ విజయనగరం జిల్లా గుంకలాంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన 'నవరత్నాలు- పేదలందరికీ ఇళ్లు' సభలో ఆయన పాల్గొన్నారు. అంతకు ముందు 397.36 ఎకరాల్లోని లేఅవుట్ ప్లైలాన్‌ను సీఎం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 400 ఎకరాల్లో 12,301 ఇళ్ల నిర్మాణం చేపట్టను న్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రవ్యా ప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో 28.30లక్షల ఇళ్లను నిర్మిస్తున్నామన్నారు. 43 లక్షల మంది మహిళలకు అమ్మఒడి ద్వారా ప్రయోజనం చేకూర్చినట్లు చెప్పారు. అరకోటి మందికి పైగా రైతులకు రైతు భరోసా అందించామన్నారు. 87 లక్షల మందికి పైగా మహిళలకు ఆసరా పథకం ద్వారా మేలు చేసినట్లు సీఎం వివరించారు. విద్యాకానుక, వసతి దీవెన కింద విద్యార్థులకు తోడుగా నిలిచామన్నారు. రైతన్నలకు తోడుగా ఉండేం దుకు పెట్టుబడి రాయితీ అంది స్తున్నామని సీఎం జగన్ చెప్పారు. కోటి 35 లక్షల కుటుం బాలకు వైఎస్ఆర్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా మేలు చేస్తున్నామన్నారు. వా ర్డు, గ్రామ సచివాలయాల ద్వారా లక్షా 30 వేల మందికి ఉద్యోగాలిచ్చామని వెల్లడించారు. గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ క్లినిక్‌లు కనిపిస్తున్నాయన్నారు. రైతన్నలకు తోడుగా ఉండేందుకు పెట్టుబడి రాయితీ అందిస్తున్నామని సీఎం తెలిపారు. ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలు



దాదాపు 95 శాతం పూర్తి చేశామన్నారు. మేనిఫెస్టోలో 25 లక్షల ఇళ్లు ఇస్తామని చెప్పి.. వాటిని ఇవాళ 30 లక్షలకు పైగా పెంచినట్లు సీఎం జగన్ స్పష్టం చేశారు.

మిగతా 2లో



రామతీర్థంలో విగ్రహ ధ్వంసం దారుణం

- పవన్ కళ్యాణ్

అభ్యుదయం, అమరావతి, రామతీర్థంలో రాముడి విగ్రహం ధ్వంసం దారుణమని జనసేన అధినేత పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. మత మౌఢ్యం తలకెక్కిన ఉన్మాదపు చర్యగా దీనిని అభివర్ణించారు. హిందూ ఆలయాలపై దాడులను సీఎం ఎందుకు ఖండించడం లేదని పవన్ ప్రశ్నించారు.
జగన్ ఏ మతాన్ని విశ్వసించినా.. పరమతాన్ని గౌరవించా లన్నారు. గత దాడులను పట్టించుకోక పోవడం వల్లే వరుసగా దాడులకు పాల్పడుతున్నారన్నారు. ప్రణాళికాబ ద్ధంగానే హిందూ ఆలయాలపై దాడులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఆలయాలపై దాడుల విషయంలో సీబీఐతో దర్యాప్తు చేయించాలని పవన్ డిమాండ్ చేశారు.

త్రివర్ణ పతాకం ఆవిష్కరణ వార్షికోత్సవాలు.. నేతాజీని స్మరించిన మోదీ...

అభ్యుదయం,న్యూఢిల్లీ : త్రివర్ణ పతాకం ఆవిష్కరణ వార్షికోత్సవాల సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బుధవారం నేతాజీ సుభాశ్ చంద్రబోస్‌ను స్మరించారు. 1943 డిసెంబరు 30న పోర్ట్ బ్లెయిర్‌లో నేతాజీ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారన్నారు. ఈ ఘట్టం ప్రతి భార తీయుడి మదిలోనూ చిరస్థాయిగా నిలిచిపోతు దన్నారు.మోదీ బుధవారం ఇచ్చిన ట్వీట్‌లో, ధైర్యసాహసాలుగల నేతాజీ సుభాశ్ చంద్రబోస్ 1943 డిసెంబరు 30న పోర్ట్ బ్లెయిర్‌లో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారని పేర్కొన్నారు. త్రివర్ణ పతాకావిష్కరణ 75వ వార్షికోత్సవాలు జరుపు కుంటున్న ఈ రోజు చాలా ప్రత్యేకమైనదని తెలిపారు. తాను పోర్ట్ బ్లెయిర్ వెళ్ళానని, అక్కడ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయడం గౌరవ కారణమని తెలిపారు. ఆ



తీపి గుర్తులను పంచుకుంటున్నట్లు పేర్కొంటూ, ఓ ఫొటోను జత చేశారు.నేతాజీ సుభాశ్ చంద్రబోస్ ఒడిశాలోని కటక్‌లో 1897 జనవరి 23న జన్మించారు. ఆయన తండ్రి జానకీనాథ్ బోస్ న్యాయవాద వృత్తిని నిర్వహించేవారు. నేతాజీ స్వాతంత్ర్య సంగ్రామంలో వీరోచితంగా పోరాడారు. ఆజాద్ హింద్ ఫౌజ్‌ను స్థాపించి, స్వాతంత్ర్యం కోసం పోరాడారు.

కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు



అభ్యుదయం,హైదరాబాద్ : కేంద్ర మంత్రి వర్గం బుధవారం ఢిల్లీలో నిర్వహించిన సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. మూడు పారిశ్రామిక కారిడార్ల ఏర్పాటుతో పాటు ఆకాశ్ మిస్సైల్ సిస్టమ్ ఎగుమతికి కేంద్ర కేబినెట్ ఆమోదముద్ర వేసింది. ఏపీలోని కృష్ణపట్నం, కర్ణాటక తూముకూరులో పారిశ్రామిక కారిడార్‌లతో పాటు గ్రేటర్ నోయిడాలోని మల్టీ-మోడల్ లాజిస్టిక్స్ హబ్ %ఉ% మల్టీ-మోడల్ ట్రాన్స్‌పోర్ట్ హబ్‌లకు కేంద్రం? అనుమతి తెలిపింది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి ప్రకాశ్ జవదేకర్ మాట్లాడుతూ.. మూడు పారిశ్రామిక కారిడార్లకు కలిపి కేంద్ర ప్రభుత్వం రూ. 7,725 కోట్లతో నిర్మించనున్నట్లు తెలిపారు. పారిశ్రామిక కారిడార్లను నిర్మించడం ద్వారా 2.8 లక్షల మందికి ఉపాది లభించనున్నట్లు అంచనా వేసినట్లుగా పేర్కొన్నారు.కాగా కృష్ణపట్నం పారిశ్రామిక కారిడార్ ప్రతిపాదిత వ్యయం రూ.2,139 కోట్లుగా ఉందని తెలిపారు. కృష్ణపట్నం పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు వల్ల పెద్దఎత్తున ఉపాధి అవకాశాల కల్పనతో పాటు, తయారీ రంగంలో పెట్టుబడుల ఆకర్షణకు అవకాశం ఉందని వెల్లడించారు. కృష్ణపట్నం పారిశ్రామిక కారిడార్ వల్ల లాజిస్టిక్ ఖర్చు తగ్గింపుతో పాటు, నిర్వహణ సామర్థ్యం మెరుగుపరచడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. వీటితో పాటు భారత్, భూటాన్ దేశాల మధ్య శాంతి భద్రతలకు సంబంధించి ఎంవోయూకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది.

రైతు సంఘాలతో
ముగిసిన కేంద్రం చర్చలు



అభ్యుదయం, ఢిల్లీ విజాన్ భవన్ లో కేంద్రం రైతు సంఘాల ప్రతినిధులతో సమావేశం అయ్యింది. దాదాపు ఐదు గంటలపాటు సుదీర్ఘంగా చర్చించారు. నూతన వ్యవసాయ చట్టాల రద్దు అంశంలో కొలిక్కి రాలేదు. రైతులు, కేంద్ర ప్రభుత్వానికి మధ్య జరిగిన చర్చల్లో ప్రతిష్టభనకు తెరపడలేదు. జనవరి 4న మరోసారి సమావేశం కావాలని కేంద్రం నిర్ణయించింది. మద్దతు ధర విషయమై కమిటీ ఏర్పాటు చేసేందుకు కేంద్రం ఆలోచన చేస్తుంది.రాజధాని పరిసర ప్రాంతాల్లో వాయుకాలుష్య ఆర్డినెన్స్ లో శిక్ష, జరిమానాల నుంచి రైతులను మినహాయిస్తూ సవరణలు చేయాలన్న అంశాన్ని కేంద్రం సూత్రప్రాయంగా అంగీకరించింది. అదే విధంగా విద్యుత్ చట్టసవరణ ముసాయిదా బిల్లులో రైతులు వ్యక్తం చేసిన అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలని కేంద్రం యోచిస్తుంది. కేంద్ర మంత్రులు నరేంద్ర సింగ్ తోమర్, పీయూష్ గోయల్ నేతృత్వంలో చర్చలు జరిగాయి. 40 రైతు సంఘాల నాయకులు చర్చల్లో పాల్గొన్నారు.

స్టార్టప్ వ్యవస్థాపకులకు కేటీఆర్ అభినందన..

- 'డాడ్' పుస్తకావిష్కరణ



అభ్యుదయం,హైదరాబాద్ : ఈ యువకులు నలుగురు నడచిన దారిలో నడవాలనుకోలేదు. తామే కొత్త దారులు వేయడానికి బయలుదేరారు. తమకున్న అలోచనలను రంగరించి అంకుర పరిశ్రమలు (స్టార్టప్స్) నెలకొల్పారు. ఇప్పుడిప్పుడే తొలి ఫలితాలను సాధిస్తున్నారు. తెలంగాణ కీర్తిని దశదిశలా చాటుతున్నారు. ఈ నలుగురు ప్రతిభావంతులు బుధవారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి కేటీఆర్‌ను ప్రగతి భవన్‌లో కలిశారు. వీరిని మంత్రి అభినందించి వెన్నుతట్టారు.వరంగల్‌కు చెందిన అరుణ్ కుమార్ రాపోలు ఇంజినీరింగ్ పూర్తి అయ్యాక కొన్నాళ్లు యానిమేషన్, గేమింగ్ కంపెనీల్లో పనిచేశాడు. తరువాత తానే స్వయంగా ఏ- ధీరం అనే యానిమేషన్ అంకుర పరిశ్రమను స్థాపించాడు. ఎన్నో వ్యయప్రయాసలకోర్చి మనదేశంలో తొలి మోషన్ క్యాప్చర్ సినిమా "ధీర" రూపొందించాడు. పూర్తిగా తెలంగాణలో తయారైన ఈ సినిమా 12 భాషల్లో విడుదలైంది. అమెజాన్ ప్రైంలో ఈ నెల విడుదల అయ్యి విశేష ప్రజాదరణ పొందుతోంది. టీ-హబ్, వీహబ్, టీ-వర్క్స్, తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ ఏర్పాటు చేసి దేశంలో మరే రాష్ట్రంలో లేనివిధంగా స్టార్టప్ ఎకో సిస్టం తెలంగాణలో అభివృద్ధి చేశారని అరుణ్ కుమార్ ఈ సందర్భంగా ప్రభుత్వ చర్యలను కొనియాడారు.వివిధ భారతీయ భాషల్లో డిజిటల్ పబ్లిషింగ్ ప్లాట్‌ఫారం కహానియా (%ఖుష్లుఅఱఖు%) వ్యవస్థాపకుడు పల్లవ్ బజ్జూరి, నానో డిస్ట్రిబ్యూషన్ సంస్థ "ఎక్స్‌పెస్" (%జుఞజూతీవం%) ఫౌండర్ శ్రీనివాస్ మాధవం, డిజిటల్ క్యాంపస్ ప్లాట్‌ఫారం "స్టూమాగ్జ్" (%ర్బమ్మిస్థ్ఱ%) వ్యవస్థాపకుడు శ్రీచరణ్ లక్కరాజు కూడా మంత్రిని కలిసి తమ అంకుర సంస్థల ప్రస్థానం గురించి వివరించారు. ఈ సందర్భంగా శ్రీచరణ్ లక్కరాజు రచించిన "డాడ్" అనే పుస్తకాన్ని మంత్రి కేటీఆర్ ఆవిష్కరించారు. తెలంగాణ యువత నూతన ఆలోచనలతో అంకుర పరిశ్రమలు (స్టార్టప్స్) స్థాపించి విజయాలు సాధించడం పట్ల మంత్రి హర్షం వ్యక్తం చేశారు.

విశ్రాంత ఐఏఎస్ ప్రేమ్ చంద్రారెడ్డి సర్వీసు పొడిగింపు

అభ్యుదయం,అమరావతి : విశ్రాంత ఐఏఎస్ అధికారి ఎల్. ప్రేమ్ చంద్రారెడ్డి సర్వీసును మరో రెండేళ్లపాటు పొడిగిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు 2023 మార్చి 31 తేదీ వరకూ సాధారణ పరిపాలన శాఖలో ఎక్స్ అఫీషియో ముఖ్యకార్యదర్శిగా సర్వీసును పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. కాగా విశ్రాంత ఐఏఎస్ అధికారి ఎల్. ప్రేమ్ చంద్రారెడ్డి ఆంధ్రప్రదేశ్ పునర్విభజనలో భాగంగా రెండు రాష్ట్రాల మధ్య ఉద్యోగుల విభజన అంశాలను పర్యవేక్షిస్తు న్నారు. ఇప్పటికే ఆయన సర్వీసును మూడు దఫాలు ప్రభుత్వం పొడగించింది.

జీవో 77ని రద్దు చెయ్యండి

అమరావతి,: సీఎం జగన్‌కు బీజేపీ నేత సోము వీర్రాజు లేఖ రాశారు. పేదలకు శాపంగా మారిన జీవో 77ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ కాలేజీల్లో చదువుకునే విద్యార్థులకు విద్యాదీవెన, వసతి దీవెన పథకాలు రద్దు చేస్తూ జారీ చేసిన జీవోను వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాదు సీఎం జగన్ సమాధానం చెప్పాలంటూ కొన్ని సూటి ప్రశ్నలను సంధించారు. విద్యార్థులు చదివేందుకు అవసరమైనన్ని ప్రభుత్వ పిజి కళాశాలలు వేళ్లమీద లెక్కపెట్టినట్లుగా మాత్రమే ఉన్నాయని మీకు తెలీదా? అని ప్రశ్నించారు. ప్రభుత్వ కళాశాలల్లో సీటు దొరకని విద్యార్థులు ప్రైవేట్ కళాశాలల్లో చదువుకుంటున్నారని.., ఇప్పుడు ప్రైవేట్ కళాశాలల్లో చదివితే ఫీజు రీయింబర్స్‌మెంట్ వర్తించదని చెప్పడం దుర్మార్గమని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా సెల్ఫ్ ఫైనాన్స్ పద్ధతిలో 158 ప్రైవేట్ కాలేజీలు నడుస్తున్నాయి. వీటిలో 70 వేల మంది విద్యార్థులు చదువుతున్నారని సోము వీర్రాజు గుర్తు చేశారు. 20181÷-ఖ9 వరకు ఏఎఫ్ఆర్సీ నిర్ణయించిన ప్రకారం.. ఎంటెక్‌కు రూ.57 వేలు, ఎంఫార్మసీ రూ.1.10 లక్షలు, ఫార్మాడీ రూ.68 వేలు, ఎంబీఏ, ఎంసీఏలకు రూ.27 వేలు ఫీజులున్నాయని వీర్రాజు పేర్కొన్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల లక్షలాది మంది విద్యార్థులు నష్టపోతున్నారని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన తరువాత విద్యారంగంలో తెస్తామన్న మార్పు ఇదేనా అని ప్రశ్నించారు. ఉన్నత విద్య చదివే విద్యార్థులకు మీ అమసర్ధపాలన గురించి అర్థమై మీకు ఓటేయరని భావించి ఇలా కుట్ర చేస్తున్నారా అని సోము వీర్రాజు ప్రశ్నించారు. రీయింబర్స్ మెంట్ నిలిపివేయడం వల్ల పేద విద్యార్థులంతా ఉన్నత విద్యకు దూరమవుతారని చెప్పారు. ప్రభుత్వం జీవోనురద్దు చేయకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చాంచారు. జగనన్న వసతి, విద్యా దీవెన పథకాలు అందరికీ వర్తింప జయాలన్న సోము వీర్రాజు 20181÷-ఖ9కి సంబంధించి 6 నెలలు, గతేడాది బకాయిలు కలిపి మొత్తం రూ.550 కోట్లు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. విదేశీ విద్యాదీవెన పథకాన్ని వర్తింపచేయాలి విదేశీ విద్యాదీవెన నిధులివ్వాలి. ఇక విదేశాల్లో చదివే విద్యార్థులకు ఆర్థికసహాయం అందిస్తోన్న విదేశీ విద్యాదీవెన పథకాన్ని వైసీపీ ప్రభుత్వం నిలిపేసిందని సోము వీర్రాజు విమర్శించారు. ఈ పథకం ద్వారా పలువురు విద్యార్థులు విదేశాల్లోని పలు ప్రముఖ విద్యాసంస్థల్లో సీటు తెచ్చుకుని అక్కడికెళ్లి కష్టపడి చదివి ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడుతున్నారన్నారు. గత ప్రభుత్వం ఇలా విదేశాల్లో చదివేవారికి రూ.10లక్షల చేస్తే మీరు రూ.15 లక్షలు ఇస్తానని హామీ ఇచ్చి మోసం చేశారన్నారు. మీరు చెప్పిన మాటలు విని అప్పులు చేసి విదేశాలకు వెళ్లిన వారు అన్యాయమైపోయారని మండిపడ్డారు. విద్యార్థుల తల్లిదండ్రులు అప్పులు చెల్లించలేక ఆస్తులు అమ్ముకుంటున్నారని సోము వీర్రాజు గుర్తు చేశారు.

తెరపైకి మరో రాజధానిగా తిరుపతి

కొత్త వాదానకు తెరతీసిన సీనియర్ నేత గంగుల ప్రతాప్ రెడ్డి

అమరావతి,డిసెంబర్30: కొత్త ఏడాదికి మరో రెరడు రోజులే సమయముంది. నూతన సంవత్సరం సంగతి ఎలా ఉన్నా.. ఏపీ రాజధానిపై కొత్త రచ్చకు రంగం సిద్ధమవుతోంది. అమరావతి రాజధాని స్థానే.. పాలనా సౌలభ్యం కోసం జగన్ సర్కారు మూడు రాజధానుల్ని ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. అయితే.. దీనిపై విపక్షం చేస్తున్న రచ్చ రాజకీయ కలకలాన్ని రేపుతుంటే.. మరో కొత్త డిమాండ్ తెర మీదకు రానుంది. సీనియర్ నేత గంగుల ప్రతాప్ రెడ్డి కొత్త వాదానని తెర మీదకు తీసుకొచ్చారు.ఏపీ రాజధానిగా తిరుపతిని ప్రకటించాలని కోరుతూ ఆయన కొత్త డిమాండ్ ను వినిపించనున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో గ్రేటర్ రాయలసీమ వాదాన్ని వినిపించిన ఆయన.. ఆరు జిల్లాలతో ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ అప్పట్లో కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీకి లేఖ రాశారు. అయితే.. కాంగ్రెస్ అధినాయకత్వం ఈ అంశాన్ని సీరియస్ గా తీసుకున్నది లేదు. తాను ప్రస్తావించిన గ్రేటర్ రాయలసీమ వాదాన్ని పట్టించుకోని కాంగ్రెస్.. ఏపీలో కనుమరుగైందని గుర్తు చేస్తారు. సంక్రాంతి పండుగ తర్వాత ఏపీ రాజధానిగా తిరుపతిని ప్రకటించాలన్న డిమాండ్ పై తాను యాత్ర చేపట్టనున్నట్లు వెల్లడించారు. రానున్న రోజుల్లో గ్రేటర్ రాయలసీమ ఉద్యమం ఊపందుకుం టుందని.. ఇదో పెద్ద ఇష్యూగా మారుతుందన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేస్తున్నారు. ఒక రాజధాని కాస్తా మూడు రాజధానులు కావటం.. ఇప్పుడు తిరుపతిని కొత్త రాజధానిగా డిమాండ్ తెర మీదకు రావటం చూస్తే.. వచ్చే ఏడాది మొదట్లో మరో రచ్చ సిద్ధంగా ఉందని చెప్పక తప్పదు.

ఎపిలో మేలో టెన్త్ పరీక్షలు
షెడ్యూల్ ప్రిపేర్ చేస్తున్న ప్రభుత్వం

అమరావతి,ఆంధ్రప్రదేశ్‌లో పదో తరగతి పరీక్షలు మే నెలలో జరుగనున్నాయి. ఏప్రిల్ 30 వరకు తరగతులు కొనసాగుతాయని, మే నెలలో టెన్త్ బోర్డ్ ఎగ్జామ్స్ నిర్వహించే అవకాశం ఉందని రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణ మండలి డైరెక్టర్ బి.ప్రతాప్‌రెడ్డి తెలిపారు. కాగా, పదో తరగతి పరీక్షల్లో ఎన్ని పేపర్లు ఉండాలనే విషయంలో ఇంకా నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. రాష్ట్రంలోని ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్లు తదితరులతో నిన్న ఆన్‌లైన్‌లో సమావేశం నిర్వహించారు. జనవరిలో ఫార్మేటివ్ పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. తొమ్మిది, పదో తరగతి విద్యార్థులకు జనవరి 6, 7, 8 తేదీల్లో, 7, 8 తరగతులకు జనవరి 21, 22, 23 తేదీల్లో ఫార్మేటివ్?1 పరీక్షలు ఉంటాయన్నారు. ఏప్రిల్ వరకు సమయం ఉడటంతో సిలబస్‌ను హడావుడి పూర్తిచేయాల్సిన అవసరం లేదని ఉపాధ్యాయులకు సూచించారు. సిలబస్‌ను ఇప్పటికే తగ్గించామని, దీంతో అన్ని అంశాలనూ పూర్తిగా బోధించాలని చెప్పారు.

రాజకీయ హత్యలను తాము ప్రోత్సహించం: రాచమల్లు



కడప,డిసెంబర్30(ఆర్ఎన్ఎ): రాజకీయాల్లో హత్యలు చేయడాన్ని పార్టీలకతీతంగా ఖండిస్తున్నానని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి తెలిపారు టీడీపీ నేత సుబ్బయ్య హత్యపై ప్రొద్దుటూరు వైసీపీ ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి స్పందించారు. సుబ్బయ్య హత్యతో తమకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. హతుడు సుబ్బయ్య భార్య ఇచ్చిన ఫిర్యాదులో తమ పేర్లను ఇవ్వలేదని.. తమ ప్రోత్సాహంతో జరిగిందని ఆరోపిస్తోంది తప్ప తమ పేర్లను ఫిర్యాదులో పేర్కొనలేదని చెప్పారు. రవి, మరో నలుగురుపై ఫిర్యాదు చేయగా వారిని పోలీసులు ఇప్పటికే అరెస్ట్ చేశారన్నారు.

జిల్లాలో తగ్గిన నేరాల సంఖ్య


చిత్తూరు జిల్లాలో ఈ ఏడాది నేరాలు బాగా తగ్గిందని ఎస్పీ సెంథిల్ కుమార్ తెలిపారు. నేర నిర్మూలనలో 85 శాతం వృద్ధి రేటు ఉందన్నారు. మహిళలు, పిల్లలపై జరుగుతున్న నేరాలు 11 శాతం, రోడ్డు ప్రమాదాలు 16 శాతం తగ్గుముఖం పట్టాయన్నారు. ఎస్సీ, ఎస్టీ కేసులు 5.5 శాతం తగ్గిందని చెప్పారు. అలాగే చోరీల రికవరీ రేటు బాగా పెరిగిందని అన్నారు. ఎస్ఈబీ దాడులతో అక్రమాలపై ఉక్కుపాదం మోపుతున్నామని తెలిపారు. పీడీ యాక్టు ప్రయోగిస్తున్నట్లు ఎస్పీ సెంథిల్ కుమార్ పేర్కొన్నారు.

పారిశ్రామిక కారిడార్లతో
2.8లక్షల మందికి ఉపాధి

- రూ.2,139 కోట్లతో ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ నిర్ణయం

- హర్షం వ్యక్తం చేసిన హోంమంత్రి అమిత్ షా

న్యూఢిల్లీ మోదీ ప్రభుత్వం రూ.7,725 కోట్లతో పారిశ్రామిక కారిడార్ల ఏర్పాటుకు ఆమోదం తెలపడంపై కేంద్ర హూం మంత్రి అమిత్‌షా హర్షం వ్యక్తం చేశారు. ప్రధానికి అభినందనలు తెలిపారు. పారిశ్రామిక కారిడార్ల ఏర్పాటుతో 2.8 లక్షల మందికి ఉపాధి లభించనున్నట్టు ఆయన చెప్పారు.నెల్లూరు జిల్లా కృష్ణపట్నం సహా కర్ణాటకలోని తుమకూరులో పారిశ్రామిక కారిడార్ల ఏర్పాటు చేయాలని కేంద్ర కేబినెట్ నిర్ణయించింది. అలాగే యూపీలోని గ్రేటర్ నోయిడాలో మల్టీ మోడల్ లాజిస్టిక్ హబ్ అండ్ మల్టీ మోడల్ ట్రాన్స్ పోర్ట్ హబ్ ఏర్పాటుకు నిర్ణయించింది. రూ.7,725 కోట్ల వ్యయంతో వీటిని ఏర్పాటు చేయాలని కేబినెట్ తీర్మానించింది. వీటి వల్ల సుమారు 2.8 లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని కేంద్రం అంచనా వేసింది. ఈ మేరకు ప్రధాని మోదీ అధ్యక్షతన బుధవారం కేబినెట్ సమావేశం జరిగింది. సమావేశం వివరాలను కేంద్ర మంత్రులు ప్రకాశ్ జావడేకర్, ధర్మేంద్ర ప్రదాన్ మీడియాకు వెల్లడించారు. ఓడరేవు ఉన్న కృష్ణపట్నంలో రూ.2,139 కోట్లతో పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు కానుందని, దీనివల్ల సుమారు 98వేల ఉద్యోగాలు



వస్తాయని జావడేకర్ తెలిపారు. మూడు పారిశ్రామిక కారిడార్ల ఏర్పాటుకు కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. ఇక ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణపట్నం, కర్ణాటక తూముకూరులో పారిశ్రామిక కారిడార్లతో పాటు గ్రేటర్ నోయిడాలోని మల్టీమ్మోడల్ లాజిస్టిక్స్ హబ్, మల్టిమ్మోడల్ ట్రాన్స్‌పోర్ట్ హబ్‌లకు కేంద్రం అనుమతి తెలిపింది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి ప్రకాశ్ జవదేకర్ మాట్లాడుతూ.. మూడు పారిశ్రామిక కారిడార్లకు కలిపి కేంద్ర సర్కార్ రూ.7,725 కోట్లాతో నిర్మించనున్నట్లు తెలిపారు. పారిశ్రామిక కారిడార్లను నిర్మించడం ద్వారా 2.8 లక్షల మందికి ఉపాధి లభించనున్నట్లు అంచనా వేసింది.

తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు

కరోనా పాఠాలు నేర్పిందన్న నటుడు రాజేంద్రప్రసాద్

తిరుమల,: తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. బుధవారం ఉదయం విఐపీ దర్శనంలో తెలంగాణ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి, కాకినాడ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, సినీనటుడు రాజేంద్రప్రసాద్, గుంటూరు మాజీ పార్లమెంటు సభ్యుడు రాయపాటి సాంబశివరావు, భాజపా ఎమ్మెల్సీ మాధవ్, జాతీయ పిల్లల పరిరక్షణ కమిషన్ సభ్యుడు ఆర్.జీ.ఆనంద్, ఎమ్మెల్సీ వాకాటి నారాయణ రెడ్డి, వైయస్ఆర్ టియుసి అధ్యక్షుడు గౌతమ్ రెడ్డి శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శనం చేసుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు వీరిని ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా నటుడు రాజేంద్ర ప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ 2020 మనందరికీ అద్భుతమైన పాఠాలు నేర్పిందన్నారు. కరోనా పరీక్షలు పెట్టి ఎన్నో పాఠాలు నేర్చుకునేలా చేసిందన్నారు. జీవితం అంటే ఏమిటో.. ఎలా



బ్రతకాలో ప్రజలందరికీ స్వామి వారు కరోనాతో తెలియజేశారని తెలిపారు. పది రోజుల పాటు వైకుంఠ ద్వారం తెరిచి ఉంచడం అందరి అదృష్టంగా అభివర్ణించారు. ఎక్కువ మంది సామాన్య భక్తులకు వైకుంఠ ద్వారం గుండా స్వామి వారిని దర్శించుకునే అవకాశాన్ని టీటీడీ కల్పించడం సంతోషంగా ఉందన్నారు. తర్వాత అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2021 సంవత్సరంలో కొత్త సినిమాలతో అందరి ముందుకు రాబోతున్నానని చెప్పుకొచ్చారు

దాదాపు 95శాతం హామీలు అమలుచేశాం: జగన్



(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం కడుతున్నది ఇళ్లు కాదు.. ఊళ్లు

ప్రభుత్వం కడుతున్నది ఇళ్లు కాదు.. ఊళ్లు. కొత్తగా 17,005 వైఎ?స్సార్ జగనన్న కాలనీలు నిర్మించబోతున్నాం. వైఎస్సార్ జగనన్న కాలనీల్లో మౌలిక సదుపా యాలు కల్పిస్తాం. గుంకలాం లేఅవుట్‌లో 12,301 మంది లబ్ధిదా రులకు ఇళ్ల పట్టాలు ఇస్తాం. గుంక లాంలో చిన్న నగర పంచాయతీ ఏర్పడ బోతుంది. కుల, మత, పార్టీలకతీతంగా ఇళ్ల పట్టాల పంపిణీ చేపట్టాం. గ్రామ/వార్డు సచివాలయాల్లో అర్హుల జాబితా డిస్‌ప్లే చేస్తున్నాం. ఇళ్ల పట్టాలను నిరంతర ప్రక్రియగా మార్చాం. అర్హులైనవారు దరఖాస్తు చేసుకున్న 90 రోజుల్లో.. ఇంటి స్థలం కేటాయించేలా ఆదేశాలు ఇచ్చాం. తాగునీరు, డ్రైనేజీ, విద్యుత్ సహా మౌలిక సదుపాయాలు కల్పిస్తాం. లే అవుట్ విస్తీర్ణం బట్టి పార్క్‌లు, అంగన్‌వాడీలు, విలేజ్ క్లీనిక్‌లు, ఆర్‌బీకేలు ఏర్పాటు.. 224 చదరపు అడుగుల నుంచి 340 చదరపు అడుగులకు విస్తీర్ణం పెంచాం.

ఒక రూపాయికే టిడ్కో ఇళ్లు

300 చదరపు అడుగులు ఉన్న టిడ్కో ఇళ్లను ఒక రూపాయికే అందిస్తున్నాం. టిడ్కో ఇళ్లను పూర్తిచేసేందుకు రూ.9వేల కోట్లకుపైగా ఖర్చు చేస్తున్నాం. లక్షా 43వేల మంది టిడ్కో లబ్ధిదారుల్లో ఒక్కరు మాత్రమే చంద్రబాబు స్కీం కావాలన్నారు. 365, 430 చదరపు అడుగుల టిడ్కో ఇళ్లల్లో.. 50శాతం లబ్ధిదారుల వాటాను ప్రభుత్వమే చెల్లిస్తుంది. దీనివల్ల రూ.4,250 కోట్లు ప్రభుత్వంపై అదనపు భారం పడుతోంది. ఇళ్ల నిర్మాణానికి మూడు ఆప్షన్లు ఇచ్చాం. మొదటి ఆప్షన్‌లో నిర్మాణ సామాగ్రి, లేబర్ ఛార్జీలను లబ్ధిదారులకు ఇస్తాం. రెండో ఆప్షన్‌లో నిర్మాణ ఖర్చులను పురోగతి వారీగా డబ్బులు చెల్లిస్తాం. మూడో ఆప్షన్‌లో పూర్తిగా ఇంటి నిర్మాణం చేసి లబ్ధిదారులకు అందిస్తాం.

చంద్రబాబు అండ్ కో కుట్రలతో రిజిస్ట్రేషన్‌లు జరగలేదు

లబ్ధిదారుల పేరుతోనే ఇంటి రిజిస్ట్రేషన్ చేయించాలనుకున్నాం. చంద్రబాబు అండ్ కో కుట్రలతో రిజిస్ట్రేషన్‌లు జరగలేదు. లబ్ధిదారులకు కేవలం 'డి' పట్టాలు మాత్రమే ఇస్తున్నాం. న్యాయపరమైన చిక్కులు తొలిగిపోగానే లబ్ధిదారులకు అన్ని హక్కులు కల్పిస్తాం. డిసెంబర్ 25న ఇళ్ల పట్టాలు పంచుతామని తెలిసి 24న కోర్టుకు వెళ్లారు. చంద్రబాబు ఎంత దుర్మార్గంగా ఆలోచిస్తున్నారో దీన్ని బట్టే తెలుస్తుంది. పులివెందులలో ఇళ్ల పట్టాలు ఇవ్వకుండా కోర్టు ద్వారా స్టే తెచ్చారు. అమరావతిలో 54 వేల మంది నిరుపేదలకు ఇళ్ల పట్టాలు ఇస్తామంటే.. సామాజిక సమతుల్యత దెబ్బతింటుందని కోర్టుకు వెళ్లి స్టే తెచ్చారు. విశాఖలో 1.84 లక్షల మందికి ఇళ్ల పట్టాలు ఇవ్వాలని సంకల్పించాం..ల్యాండ్ పూలింగ్‌కు సంబంధంలేనివారు కోర్టుకు వెళ్లి స్టే తెచ్చారు.

రాజమండ్రిలో ఆవా భూముల పేరుతో కోర్టుకు వెళ్లి స్టే తెచ్చారు. ప్రభుత్వ భూములను కూడా పేదలకు కేటాయించకుండా అడ్డుకుంటున్నారు. ఇళ్ల నిర్మాణం ద్వారా 30 రకాల వృత్తిదారులకు ఉపాధి అవకాశాలు దొరుకుతున్నాయి. చంద్రబాబు, అనుచరుల పిటిషన్ల వల్ల 10% ఇళ్ల పట్టాల పంపిణీ నిలిచిపోయింది. న్యాయపరమైన సమస్యలు పరిష్కారం కాగానే మిగిలిన వారందరికీ ఇళ్ల స్థలాలు.. 44వ రాజ్యాంగ సవరణ ద్వారా ఆస్తి హక్కును చట్టబద్ధ హక్కుగా మార్చారు. పేదలకు ఆస్తి హక్కు కల్పించే ప్రయత్నం చేస్తుంటే కోర్టుకెళ్లి అడ్డుకుంటున్నారు. విజయనగరంలో మెడికల్ కాలేజీకి జనవరిలో టెండర్లు.. మార్చి నాటికి మెడికల్ కాలేజీ నిర్మాణం చేపడతాం. రెండేళ్లలో తోటపల్లి, తారకరామ తీర్థసాగరం ప్రాజెక్ట్ పూర్తి చేస్తాం. ఏడాదిలోగా రాముడువలస లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పూర్తి చేస్తాం.

రిపబ్లిక్ డే పరేడ్‌లో మార్పులు

న్యూఢిల్లీ,): కరోనా మహమ్మారి కారణంగా రానున్న రిపబ్లిక్ డే పరేడ్‌లో కేంద్ర ప్రభుత్వం భారీ మార్పులు చేసింది. రిపబ్లిక్ డే చరిత్రలో తొలిసారి పరేడ్ ఎర్రకోట కంటే ముందే ముగియనున్నది. ఈసారి విజయ్ చౌక్ నుంచి నేషనల్ స్టేడియం వరకే పరేడ్ ఉంటుందని కేంద్రం స్పష్టం చేసింది. పరేడ్ ప్రతిసారి 8.2 కిలోమీటర్ల దూరం ఉంటుంది. కానీ ఈసారి మాత్రం అది 3.3 కిలోమీటర్లకే పరిమితం కానున్నది. పరేడ్‌లో పాల్గొనే వారు కచ్చితంగా మాస్కులు ధరించాల్సిందే. ఈసారి పరేడ్‌లో ఉండే బృందాల్లో సభ్యుల సంఖ్యను కూడా 144 మంది నుంచి 96కు తగ్గించారు. ఇక ఈ రిపబ్లిక్ డే వేడుకలను చూడటానికి ప్రతి ఏటా భారీగా ప్రజలు తరలి వస్తారు. గతంలో సుమారు లక్షా 15 వేల మందికి ఈ అవకాశం ఉండేది. కానీ ఈసారి మాత్రం కేవలం 25 వేల మందికే అనుమతిస్తున్నారు. 15 ఏళ్లలోపు వయసు ఉన్న వారికి అనుమతి లేదని కేంద్రం స్పష్టం చేసింది. ఈసారి రిపబ్లిక్ డే వేడుకలకు బ్రిటన్ ప్రధాని బోరిస్ జాన్సన్‌ను ముఖ్య అతిథిగా ఆహ్వానించింది భారత ప్రభుత్వం. యూకేలో కొత్త రకం కరోనా వైరస్ వ్యాప్తి ఎక్కువ అవుతున్నా.. జాన్సన్ మాత్రం ఈ వేడుకల్లో హాజరవుతున్నారని కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. అయితే పరిస్థితి ఎలా ఉంటుందో ఇప్పుడే చెప్పలేమని అంటున్నారు.

పేదల సొంతింటి కలను నిజం చేసిన జగన్

ఇంటి స్థలాల్లో ఇళ్లు కూడా కట్టి ఇస్తాం: మంత్రి బొత్స

విజయనగరం, పేదల సొంతింటి కలను సీఎం జగన్ నిజం చేశారనిమంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడంతో పాటు ఇల్లు కూడా కట్టిస్తామని అన్నారు. ప్రజల అవసరాలను తీర్చడమే లక్ష్యంగా సీఎం ముందుకెళ్తున్నారని గుర్తు చేశారు. ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విజయనగరం జిల్లా పర్యటనలో భాగంగా బుధవారం 'నవరత్నాలు – పేదలందరికీ ఇళ్లు' కార్యక్రమంలో పాల్గొన్నారు. గుంకలాంలోని 'వైఎస్సార్ జగనన్న కాలనీ' పైలాన్‌ను సీఎం జగన్ ఆవిష్కరించారు. గుంకలాంలో పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసి, ఇళ్ల నిర్మాణ పనులను ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో మంత్రి బొత్స తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పుష్పశ్రీవాణి మాట్లాడుతూ.. 30 లక్షల ఇళ్ల పట్టాలు ఇచ్చిన ఘనత దేశ చరిత్రలోనే లేదని.. ఆ ఘనత కేవలం సీఎం జగన్‌కు మాత్రమే దక్కుతుందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు సీఎం జగన్ అండగా నిలిచారని సీఎం వైఎస్ జగన్.. మహిళా సాధికారత ఛాంపియన్ అని పేర్కొన్నారు. మహిళా సాధికారతపై సీఎం జగన్ దేశానికే ఆదర్శంగా నిలిచారని తెలిపారు. అంతకు ముందు విజయనగరం బయలుదేరిన సీఎం జగన్‌కు విశాఖ ఎయిర్ పోర్టులో రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి, ఎంపీ ఎంవివి సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ వినయ్ చంద్ పోలీస్ కమిషనర్ మనీష్ కుమార్ సిన్హా స్వాగతం పలికారు.

100 మంది మహిళలకు నగ్న ఫోటోలతో బ్లాక్‌మెయిల్..

ఢిల్లీ : ఒకరు కాదు.. ఇద్దరు కాదు.. దాదాపు 100 మంది మహిళలను బ్లాక్‌బెయిల్ చేసి డబ్బులు దండుకున్న పోకిరిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఘటన దేశ రాజధాని నగరం ఢిల్లీలో చోటుచేసుకుంది. దక్షిణ ఢిల్లీకి చెందిన సుమిత్ ఝా(26) అనే వ్యక్తి నకిలీ న్యూడ్ పిక్చర్స్‌ను ఉపయోగించి 100 మంది మహిళలను బ్లాక్‌మెయిల్ చేశాడు. డబ్బులు ఇవ్వకపోతే మీ ప్రైవేట్ పార్ట్స్‌ను సోషల్ మీడియాలో సర్యూలేట్ చేస్తానని బెదిరింపులకు పాల్పడేవాడు. ఇదేవిధమైన కేసులో సుమిత్ ఝా ఛత్తీస్‌గఢ్‌లో ఓసారి అరెస్టు అయ్యాడు. బెదిరింపులకు పాల్పడటం, లైంగిక వేధింపులకు గురిచేయడం, నేరపూరిత చర్యలకు పాల్పడటం వంటి సెక్షన్ల కింద నిందితుడిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

ఇన్‌స్టాగ్రామ్ నుంచి ఫోటోలు సేకరించి తన డిమాండ్ మేరకు డబ్బులు ఇవ్వకపోతే ప్రైవేటు పార్ట్స్‌ను సోషల్ మీడియాలో సర్యూలేట్ చేస్తానని బెదిరింపులకు పాల్పడినట్లు బాధిత మహిళ వెల్లడించింది. అంతేకాకుండా తన కాంటాక్ట్ లిస్ట్‌లోని వారిని సైతం డబ్బులు డిమాండ్ చేసినట్లుగా సదరు మహిళ తన ఫిర్యాదులో పేర్కొంది. ఇంటర్‌నెట్ కాలింగ్ సౌకర్యంతో మోసాలకు పాల్పడుతున్న సుమిత్ ఝాపై ఢిల్లీ సైబర్ సెల్ పూర్తిస్థాయి విచారణను చేపట్టి నిందితుడిని గుర్తించి అరెస్టు చేసింది. సోషల్ మీడియా అకౌంట్ల నుంచి మహిళల ఫోటోలు సేకరించి వాటిని మార్ఫింగ్‌కు గురిచేసి బెదిరింపులకు పాల్పడుతున్నట్లుగా పోలీసులు పేర్కొన్నారు.



ఆ తోబుట్టువుల వయసు 1000ఏండ్లపైనే!



టొరంటో: ఓ కుటుంబంలోని 12 మంది సభ్యుల మొత్తం వయసు వెయ్యి ఏండ్లకుపైగా ఉండటంతో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు దక్కింది. కుటుంబంలోని 12 మంది తోబుట్టువులందరి వయసు 1042 ఏండ్ల 315 రోజులు. అత్యధిక వయసు కలిగిన ఆ కుటుంబం ఏకంగా గిన్నిస్ వరల్డ్ రికార్డును గెలుచుకున్నది.91ఏండ్ల జాయిస్ డిసౌజాకు తొమ్మిది మంది సోదరీమణులు, ముగ్గురు సోదరులు ఉన్నారు. తమకు ఈ అవార్డు రావడంపై డిసౌజా సంతోషం వ్యక్తం చేసింది. ఈ రికార్డు మా జీవితంలో ఎంతో ముఖ్యమైనదని చెప్పారు. 'ఇది నిజంగా అద్భుతంగా అనిపిస్తోంది. మేము ఇంకా బతికే ఉన్నందుకు మాకు చాలా గర్వంగా ఉంది. ఇదొక గొప్ప విషయం' అంటూ డిసౌజా పేర్కొన్నారు.

డిసౌజా తోబుట్టువుల వయసు 75 ఏండ్ల నుంచి 97 సంవత్సరాల మధ్య ఉంది. వీరందరూ పాకిస్థాన్‌లోని కరాచీలో జన్మించారు. కొన్నేండ్లు వీరంతా కెనడా, అమెరికా, స్విట్జర్లాండ్ దేశాల్లో స్థిరపడింది. వీరందరూ ఒకేదగ్గర నివసించనప్పటికీ సెలవురోజుల్లో సంవత్సరానికి కనీసం మూడుసార్లు కలుసుకుంటారు. కరోనా కారణంగా ఈసారి తమ కుటుంబసభ్యులను కలుసుకోలేకపోయారు. 12 మంది తోబుట్టువులు కలిగిన డిసౌజా కుటుంబానికి డిసెంబర్ 15న అత్యధిక వయస్సు కలిగిన ప్రపంచ రికార్డు అవార్డును అందజేశారు.

గిట్టుబాటు ధరలతో ఆదుకోవాలి



ఆదిలాబాద్,డిసెంబర్30: పంట నష్టపోయిన పత్తిరైతులను ఆదుకోవడంతో పాటు ఆయా పంటలకు గిట్టుబాటు ధరలు కల్పిం చాలని సిపిఐ డిమాండ్ చేసింది. రైతుల వద్ద ఉన్న సోయాబీన్‌ను కొనుగోలు చేయాలని ఆపార్టీ కార్యదర్శి కలవేన శంకర్ డిమాండ్ చేశారు. సోయాబీన్ పూర్తిగా కొనుగోలు చేయకుండానే యార్డుల్లో కేంద్రాలను ఎత్తివేయడం విడ్డూరంగా ఉందన్నారు. పత్తికి గిట్టుబాటు ధర లభించక ముందుగానే విక్రయించుకోగా.. ఇపుడు పత్తి ధర అమాంతంగా పెరుగుతోందన్నారు. అదే మాదిరి రైతుల వద్ద సోయాబీన్ ఉండగా.. వాటిని కొనుగోలు చేసే ప్రభుత్వ యంత్రాంగం లేక ప్రైవేటుగా తక్కువ ధరకే విక్రయించుకోవాల్సిన దుస్థితి నెలకొందన్నారు. రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని విమర్శించారు. అండగా నిలవాల్సిన ప్రభుత్వరంగ సంస్థలు రైతుల గోడును పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా సోయా రైతులను ఆదుకునే దిశగా కొనుగోలు కేంద్రాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

సేంద్రియ వ్యవసాయంతో మేలు

కరీంనగర్,డ సాధారణ పంటలు పండించేందుకు జైకా నిధులతో చెరువులను అభివృద్ధి చేస్తామని నీటిపారుదల ఆయకట్టు అభివృద్ధిశాఖ అధికారులు చెప్పారు. వివిధ రకాల పంటలు పండించడంలో ఆయకట్టు రైతులకు అవగాహన కల్పించేందుకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు.రైతులు సేంద్రియ వ్యవసాయంపై దృష్టి సారించాలని అన్నారు. రైతులు పత్తి పంట కాకుండా అంతర పంటలను సాగు చేయాలన్నారు.

వాతావరణ పరిస్థితుల ఆధారంగా ఒక పంట నష్టం జరిగినా మిగతా పంటలో లాభం చేకూరుతుందని అన్నారు. పంట మార్పిడి చేయాలని సూచించారు. సేంద్రియ వ్యవసాయం ద్వారా భూసారం పెరుగుతుందని ఖర్చు తక్కువగా ఉంటుందన్నారు. ఆత్మ ద్వారా శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేసి కావాల్సిన పనిముట్లు, పరికరాలు అందజేస్తా మని సూచించారు. ఆధునిక పద్ధతులు ఉపయోగించి వ్యవసాయం చేస్తే పంటలో నష్టాలుండవని పేర్కొన్నారు.

ఆక్స్‌ఫర్డ్ వ్యాక్సిన్ ఎందుకంత స్పెషల్?



ఆక్స్‌ఫర్డ్-ఆస్ట్రాజెనెకా సంయుక్తంగా అభివృద్ధి చేసిన కరోనా వ్యాక్సిన్ అత్యవసర వినియోగానికి యూకే అనుమతించిందన్న వార్తతో ప్రపంచం ఊపిరి తీసుకుంది. కరోనాపై పోరులో ఇది బిగ్ గేమ్ ఛేంజర్ అని కూడా చాలా మంది భావిస్తున్నారు. అంతేకాదు ఇండియా కూడా ప్రధానంగా ఈ వ్యాక్సిన్‌పై ఆశలు పెట్టుకుంది. మన సీరమ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా కొవిషీల్డ్ పేరుతో ఉత్పత్తి చేస్తోంది ఈ ఆక్స్‌ఫర్డ్ వ్యాక్సిన్‌నే. ఇప్పటికే మార్కెట్‌లోకి ఫైజర్, మోడెర్నాలాంటి టీకాలు వచ్చినా ఆక్స్‌ఫర్డ్ టీకాకు ఎందుకంత డిమాండ్? దీని ప్రత్యేకత ఏంటి?

టెక్నాలజీయే స్పెషల్

ఆక్స్‌ఫర్డ్ వ్యాక్సిన్‌ను %జ్ఞూూఇ1 అజశీఎ%-19గా పిలుస్తున్నారు. దీనిని బలహీనపరచిని కామన్ కోల్డ్ వైరస్ (అడెనోవైరస్) నుంచి తయారు చేశారు. ఇది చింపాంజీల్లో ఇన్ఫెక్షన్లకు కారణమయ్యే వైరస్. దీనిని కరోనావైరస్‌లాగా కనిపించేలా జన్యుపరంగా మార్పులు చేశారు. ఈ వ్యాక్సిన్ వైరల్ వెక్టార్ టైప్‌గా చెబుతారు. క్లినికల్ ట్రయల్స్‌కు ముందు దీనిని కోతులపై ప్రయోగించగా.. అది కరోనా వైరస్ ఇన్ఫెక్షన్‌ను నిమోనియాగా మారకుండా అడ్డుకుంది. ఇతర ప్రమాదకర వైరస్‌ల నుంచి కూడా కోతులను ఇది కాపాడింది. అయితే వైరస్‌ను మాత్రం చంపలేదు.

క్లినికల్ ట్రయల్స్ ఫలితాలు ఏంటి?

ఆక్స్‌ఫర్డ్ వ్యాక్సిన్ క్లినికల్ ట్రయల్స్ ఇది 70.4 శాతం సమర్థవంతంగా ఉన్నట్లు తేల్చాయి. యూకే, బ్రెజిల్‌లో ట్రయల్స్‌లో భాగంగా ఈ వ్యాక్సిన్ తీసుకున్న 11,636 మంది వలంటీర్లపై ఇది చూపిన ప్రభావం ఆధారంగా వ్యాక్సిన్ సామర్థ్యాన్ని లెక్క కట్టారు.

స్టోరేజ్ కూడా సులువే

మిగతా వ్యాక్సిన్‌లతో పోలిస్తే ఆక్స్‌ఫర్డ్-ఆస్ట్రాజెనెకా వ్యాక్సిన్ కోల్డ్ స్టోరేజ్ సులువు. దీనిని 2 నుంచి 8 డిగ్రీల మధ్య స్టోర్ చేస్తే సరిపోతుంది. దీని రవాణా కూడా సులువే. దీంతో అత్యాధునిక కోల్ట్ స్టోరేజ్ వ్యవస్థలు లేని చాలా అభివృద్ధి చెందుతున్న దేశాలు ఈ వ్యాక్సిన్ ఎప్పుడు వస్తుందా అని ఎదురు చూస్తున్నాయి. ఇండియాలో రాబోయే తొలి వ్యాక్సిన్ ఇదే అని చెబుతుండటానికి ఇదే ప్రధాన కారణం. దీంతో పోలిస్తే మోడెర్నా వ్యాక్సిన్‌ను స్టోరేజ్ చేయడానికి -20 డిగ్రీ సెల్సియస్, ఫైజర్‌కైతే ఏకంగా -70 డిగ్రీ సెల్సియస్ స్టోరేజ్ అవసరమవుతుంది.

అందుబాటు ధరలోనే..!

ఇతర వ్యాక్సిన్‌లతో పోలిస్తే ఆక్స్‌ఫర్డ్ ధర కూడా తక్కువే. రెండు డోసులు కలిపి రూ.వెయ్యి లోపే ఉండవచ్చని ఈ వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేసిన సీరమ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా సీఈవో అదర్ పూనావాలా గత నెలలో వెల్లడించారు. అదే ఫైజర్ వ్యాక్సిన్ ధర మాత్రం రూ.2 వేల వరకూ ఉండవచ్చని అంచనా వేస్తున్నారు.

సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయా?

లాన్సెట్‌లో ప్రచురించిన అధ్యయనం ప్రకారం.. కొన్ని తీవ్రమైన సైడ్ ఎఫెక్ట్స్ వచ్చినట్లు తేలింది. అయితే ఇందులో కేవలం మూడు కేసులు మాత్రమే వ్యాక్సిన్‌కు సంబంధించినవి. ఈ వ్యాక్సిన్ తీసుకున్న చెన్నైకి చెందిన వలంటీర్ తనకు రూ.5 కోట్ల నష్టపరిహారం ఇవ్వాలని కోరిన సంగతి తెలిసిందే. అయితే సదరు వలంటీర్ ఆరోపణలను ఖండించిన సీరమ్ ఇన్‌స్టిట్యూట్.. అతనిపై రూ.100 కోట్లకు దావా వేస్తామని ప్రకటించింది.

కరోనా నేపథ్యంలో న్యూ ఇయర్ వేడుకలు తగవు

హైదరాబాద్, కరోనా నేపథ్యంలో ప్రజలు నూతన సంవత్సర వేడుకలకు దూరంగా ఉండాలని, కొత్త తరహా కరోనా వైరస్‌పై ఆందోళన అవసరం లేదని డిహెచ్ శ్రీనివాసరావు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తక్కువ సంఖ్యలో కుటుంబ సభ్యులతో కొత్త సంవత్సర వేడుకలు చేసుకోవాలని కోరారు. దేశ వ్యాప్తంగా 20 స్ట్రెయిన్ కేసులు నమోదయ్యాయని పేర్కొన్నారు. 166 కాంటాక్ట్ లను ట్రేస్ చేశామని... ఆర్టీపీసీఆర్ పరీక్షలు నిర్వహించామని... అందరికీ నెగిటివ్ వచ్చిందని తెలిపారు. ఇంకా 56 మంది ఆచూకీ కనుక్కోవాల్సి ఉందని.... విదేశాల నుంచి వచ్చిన వారిలో పాజిటివ్ వచ్చిన వారికి టీమ్స్ లో చికిత్స అందిస్తున్నామని పేర్కొన్నారు. 1.17 శాతం ఈ వారంలో కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయని... కొత్త వేరియంట్ వైరస్ స్థానిక ప్రజలకు సోకే అవకాశం లేదని స్పష్టం చేశారు. ప్రజలు భయభ్రాంతులకు గురి కావొద్దని... కానీ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇకపోతే తెలంగాణలో మంగళవారం రోజు 474 కరోనా పాజిటివ్ కేసులు నమోదు అయ్యాయి. ఈ వైరస్ నుంచి 592 మంది కోలుకుని డిశ్చార్జి అయినట్లు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ అధికారులు వెల్లడించారు. మొత్తంగా రాష్ట్రంలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 2,85,939కి చేరగా, కోలుకున్న వారి సంఖ్య 2,78,523కు చేరింది. ప్రస్తుతం యాక్టివ్ కేసుల సంఖ్య 5,878 కాగా, 1,538 మంది కరోనాతో చనిపోయారు. కరోనా వైరస్ నివారణకు

ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని, రాష్ట్రంలో ఇంకా సెకండ్ వేవ్ రాలేదని ఆరోగ్య శాఖ మంత్రి ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. మరోవైపు కొత్త రకం కరోనా వైరస్ వ్యాప్తి నేపథ్యంలో శంషాబాద్ ఎయిర్‌పోర్టు అధికారులు అప్రమత్తమయ్యారు. ఇతర దేశాల నుంచి శంషాబాద్‌కు వస్తున్న ప్రయాణికులకు నిబంధన విధించారు. ప్రయాణికులు తమ ప్రయాణానికి 96 గంటల ముందు చేయించుకున్న ఆర్టీపీసీఆర్ రిపోర్టును తప్పనిసరిగా చూపిం చాలని ఆదేశించారు. శంషా బాద్‌లో ల్యాండ్ కాగానే ఆ రిపోర్టు చూపిస్తేనే.. విమానాశ్రయం నుంచి బయటకు పంపుతామని అధికారులు స్పష్టం చేశారు. ఇక్కడి నుంచి విదేశాలకు వెళ్లే ప్రయాణికులు కూడా ఆర్టీపీసీఆర్ రిపోర్టును చూపించిన తర్వాతే ప్రయా ణానికి అనుమతిస్తామని తేల్చిచెప్పారు. ప్రస్తుతం శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు 7 నుంచి 8 అంతర్జాతీయ విమాన సర్వీసులు నడుస్తున్నాయి. బ్రిటన్ నుంచి వచ్చే విమానాలు ఇప్పటికే నిలిచిపోయాయి. ఇక షార్జా, అబుదాబి, దోహా, ఖతార్ తో పాటు ఇతర విమానాశ్రయాల నుంచి నిత్యం 900-1000 మంది ప్రయాణికులు వస్తున్నారు. వీరిలో 100 నుంచి 120 మంది వరకు ఆర్టీపీసీర్ రిపోర్టు లేకుండానే శంషాబాద్‌కు వస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఆర్టీపీసీఆర్ రిపోర్టును శంషాబాద్ ఎయిర్‌పోర్టు అధికారులు తప్పనిసరి చేశారు.

హామీలను పట్టించుకోని టీఆర్ఎస్ సర్కార్: సిపిఎం

నల్లగొండ, కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య, రెండు పడక గదుల ఇళ్లు, దళితులకు మూడెకరాల భూ పంపిణీ హామీలు కాగితాలకే పరిమిత మయ్యా యని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి ఎద్దేవా చేశారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం భూ నిర్వాసితు లకు నష్టపరి హారం చెల్లించ కుండా తీరని అన్యాయం చేశారని దుయ్యబట్టారు.

భూ సేకరణ చట్టానికి సవరణ చేయడం ద్వారా పేదరైతులకు అన్యాయం జరగగలదని అన్నారు. పార్ల మెంట్ చట్టాన్ని కాలరాసి.. ప్రభుత్వం పేదల భూముల కబ్జా చట్టం తెచ్చిందని విమర్శించారు. జీవోలతో పేదల భూ ములు లాక్కునేందుకు సర్కారు ప్రయత్ని స్తోందని ఆరోపించారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారమే పేదలకు న్యా యం జరుగుతుందని ఆయన అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యక్తి గత నిర్ణయాలు, ప్రజావ్యతిరేక విధానా లతో ముందుకు సాగుతున్న నేప థ్యంలో ప్రజలు ప్రత్యామ్నాయ రాజకీ యాలు కోరుకుంటున్నారని మాజీ ఎమ్మె ల్యే అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలే పాలకులు కానీ.. ప్రస్తుతం ప్రజాప్రతి నిధుల వింత విన్యాసాలతో ప్రజలు ప్రేక్షకు లయ్యారని విమర్శించారు. ప్రజాప్రతినిధులు స్వార్థ ప్రయోజనాలకే పెద్దపీట వేస్తున్నారని ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయ డంలో తెరాస ప్రభుత్వం పూర్తిగా విఫల మైందని విమర్శించారు. తెరాస ప్రభు త్వంలో రైతుల ఆత్మహత్యలు పెరిగా యని, రుణమాఫీని సైతం సక్రమంగా చెల్లిం చలేదని అన్నారు. గడిచిన నాలు గేళ్లల్లో ప్రజలకు ఈ ప్రభుత్వాలు ఎటువంటి మేలు చేయలేదని ఆరోపి ంచారు. తెలంగాణ జెండా మోసిన ఉద్యమ కారులను కేసీఆర్ ఏనాడో మరిచాడని ఎద్దేవా చేశారు.

న్యూ ఇయర్

మందుబాబులకు గుడ్‌న్యూస్



హైదరాబాద్ : తెలంగాణ ప్రభుత్వం బుధవారం మందుబాబులకు గుడ్‌న్యూస్ చెప్పింది. న్యూ ఇయర్ కానుకగా రేపు అర్ధరాత్రి 12 గంటల వరకు మద్యం షాపులు తెరిచే ఉంటాయని ఒక ప్రకటనలో పేర్కొంది. మద్యం షాపులతో పాటు బార్లు, క్లబ్‌లకు రేపు(డిసెంబర్ 31) అర్ధరాత్రి ఒంటిగంట వరకు అనుమతి ఇస్తున్నట్లు అబ్కారీ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. కరోనాతో పాటు కొత్త స్ట్రెయిన్ వైరస్ భారత్‌లోకి ప్రవేశించడంతో నూతన సంవత్సరం...

యూపీలో 10 మందికి కోవిడ్ స్ట్రెయిన్



లక్నో: కరోనా స్ట్రెయిన్ వ్యాప్తి చెందుతున్న సంకేతాలు వెలువడుతున్నాయి. ఉత్తరప్రదేశ్‌లో 10 మందికి కరోనా స్ట్రెయిన్ పాజిటివ్ వచ్చినట్టు వైద్య పరీక్షల్లో తేలింది. వీరిలో ముగ్గురు నొయిడాకు చెందిన వారు కాగా, మీరుట్, బరైలీలో చెరొకరు, ఘజియాబాద్‌లో ముగ్గురు ఉన్నారు. రెండేళ్ల పాపలో కరోనా స్ట్రెయిన్ లక్షణాలు బయటపడటంతో యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం అప్రమత్తమైనట్టు చెబుతున్నారు. స్ట్రెయిన్ నేపథ్యంలో అదనపు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా రాష్ట్రంలోని అధికారులు, ఆసుపత్రి సిబ్బందికి ప్రభుత్వం ఆదేశాలిచ్చింది.కాగా, యూకే నుంచి ఇటీవల తిరిగి వచ్చిన వారికి ఆర్‌టీ-పీసీఆర్ రిపోర్ట్ నెగిటివ్ వచ్చినప్పటికీ 28 రోజుల పాటు హోమ్ క్వారంటైన్‌లో ఉంచనున్నట్టు తెలుస్తోంది. యూపీ ప్రభుత్వ అడ్వయిజరీ ప్రకారం, కొత్త స్ట్రెయిన్ పాజిటివ్ పేషెంట్లను ఐసొలేషన్ వార్డుల్లో ఉంచుతున్నారు. మరోవైపు, బుధవారం ఉదయం దేశంలో 14 కరోనా స్ట్రెయిన్ కేసులు నమోదయ్యాయి. వీరిలో 8 కేసులు ఢిల్లీలో, 7 బెంగళూరులో నమోదయ్యాయి. వీరంతా ఇటీవల యూకే నుంచి తిరిగి వచ్చినవారే.

పోలీసుల తీరుపై మండిపడ్డ జేసీ ప్రభాకర్‌రెడ్డి



అనంతపురం: జిల్లా పోలీసుల తీరుపై తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను పోలీసులు మిస్ యూస్ చేస్తున్నారని ఆరోపించారు. మేము ఎలాంటి ఫిర్యాదు చేయకున్నా రాజకీయ ప్రత్యర్థులపై పోలీసులు ఎలా కేసులు బుక్ చేస్తారని నిలదీశారు. తన ఇంటిలో ఏం జరిగిందో ప్రతీది సీసీటీవీ ఫుటేజ్‌లో రికార్డ్ అయిందని చెప్పుకొచ్చారు. అయినా కూడా ఎలాంటి విచారణ లేకుండా కేసులు నమోదు చేస్తున్నారని దుయ్యబట్టారు. దళితుల హక్కులను కాపాడుకోవాలన్నారు. కేసులపై పోలీసులతో పోరాటం చేస్తానని జేసీ ప్రభాకర్‌రెడ్డి ప్రకటించారు.జేసీ ఇంటిపై దాడి కేసులో ఐదుగురు అరెస్టు జేసీ ప్రభాకర్‌రెడ్డి ముఖ్య అనుచరుడు అరెస్ట్

బెంగాల్‌లో తొలి స్ట్రెయిన్

దేశ వ్యాప్తంగా 20 కేసులు

కోల్‌కతా: యూకేలో తలెత్తిన కరోనా కొత్త స్ట్రెయిన్ వైరస్ భారత్‌లోకి అడుగుపెట్టిన ఛాయలు కనిపిస్తున్నాయి. పశ్చిమబెంగాల్‌లో తొలి కరోనా స్ట్రెయిన్ కేసు నమోదైనట్టు ఆరోగ్య శాఖ సీనియర్ అధికారి ఒకరు బుధవారంనాడు తెలిపారు. యూకే నుంచి తిరిగివచ్చిన మెడికల్ కాలేజీ అధికారి కుమారుడు ఒకరికి వైద్యపరీక్షల్లో పాజిటివ్ వచ్చినట్టు ఆయన చెప్పారు. ప్రస్తుతం అతను నగరంలోని ప్రభుత్వ ఐసొలేషన్ ఫెసిలిటీలో చికిత్స తీసుకుంటున్నాడని అన్నారు. పది రోజుల క్రితం కోల్‌కతా వచ్చినప్పుడు నేతాజీ సుభాష్ చంద్ర బోస్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో పరీక్షలు జరపగా, పాజిటివ్ వచ్చినట్టు తేలిందన్నారు. అతని శాంపుల్స్‌పై మరిన్ని పరీక్షలు సాగిస్తున్నామని అన్నారు. రిపోర్ట్‌ను ఢిల్లీలోని నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్‌కు పంపినట్టు వెల్లడించారు. కాగా, దేశంలో ఇంతవరకూ 20 కరోనా స్ట్రెయిన్ కేసులు నమోదయ్యాయి.



ప్రజా సమస్యలపైనే మా పోరాటం: శశిధర్ రెడ్డి



మెదక్, రాష్ట్రంలో అధికారం చేపట్టే దిశగా ప్రజాసమస్యల బిజెపి పోరాటాలు కొనసాగిస్తుందని మెదక్ మాజీ ఎమ్మెల్యే,బిజెపి నేత శశిధర్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమం సమయంలో చేసిన త్యాగాలను కెసిఆర్ మరచిపోయారని గుర్తుచేశారు. అహంకార, అధికార దాహంతో ప్రస్తుతం తెరాస ప్రభుత్వం పనిచేస్తోందని ధ్వజమెత్తారు. అధికారంలో ఉన్నా లేకున్నా పార్టీకి ప్రజాసమస్యలే ప్రధానమని పేర్కొన్నారు. హామీల విషయంలో సిఎం కెసిఆర్ అబద్దాలు చెబుతున్నారని, విపక్షాలను తప్పుపడుతున్నారని అన్నారు. ఆందోళన చేసి రైతుల పక్షాన పోరాడిన విపక్షాలను తప్పుపట్టి చేసిందేమిటన్నారు. ముంపునకు గురయ్యే భూములను కొనుగోలు చేయడానికి ప్రభుత్వం కుట్ర పన్నుతోందన్నారు. గతంలో ఉన్న భూ సేకరణ చట్టం ప్రకారమే ముంపునకు గురయ్యే భూములను కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం చేసిన చట్టం ప్రకారమే రైతులకు నష్ట పరిహారంతోపాటు డబుల్ ఇళ్లు, 3 ఎకరాల ప్రభుత్వ భూమిని రైతులకు అందించాలన్నారు.

బాధపడుతున్న జనసేనాని .!?



విజయనగరం జిల్లా కేంద్రానికి 12 కిలోమీటర్ల దూరంగా, నెల్లిమర్ల మండలంలో రామతీర్థంలో గల కోదండరామ ఆలయానికి 400 సంవత్సరాల చరిత్ర, విశిష్టత ఉన్నాయి. ప్రధాన ఆలయంతోపాటే అదే ఊరిలోని బోడి కొండపైనా దేవతామూర్తులతో ఆలయం ఉంది. కొండపైనున్న ఆలయంలో శ్రీరాముడి విగ్రహం తల ఖండనకు గురై, సమీపంలోని తుప్పల్లో పడి ఉండటాన్ని స్థానికులు మంగళవారం గుర్తించారు. గుర్తు తెలియని దుండగులు ఆలయాన్ని ధ్వంసం చేశారన్న సమాచారంతో రామతీర్థం గ్రామస్తులు వందలాదిగా బోడి కొండపైకి వెళ్లారు. జిల్లా ఎస్పీ రాజకుమారి సైతం అక్కడికి చేరుకుని క్లూస్ టీమ్ ను పురమాయించారు. కేసు నమోదు చేసుకుని, దుండగులను కనిపెట్టే ప్రయత్నం చేస్తున్నామని ఎస్పీ మీడియాకు తెలిపారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎవరో కావాలనే విగ్రహాలను ధ్వంసం చేసినట్లు భావిస్తున్నామని తెలిపారు. ఘటనపై ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు కొనసాగిస్తామని తెలిపారు.. గత రెండేళ్లలో రాష్ట్రంలో 20 దేవాలయాలను ధ్వంసం చేసినప్పటికీ ఇంతవరకూ ఒక్కరిపై కూడా చర్యల్లేవని ఆరోపించారు. ఆలయాలపై దాడులు అలవాటుగా మారిందని, దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని, రాముడి విగ్రహాన్ని ధ్వంసం చేసిన ముష్కరులను వెంటనే పట్టుకోవాలని డిమాండ్ చేస్తూ విజయనగరం జిల్లా బీజేపీ చీఫ్ పావని ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. టీడీపీ జిల్లా నాయకులు రవిశంకర్ సహా పలువురు నేతలు ఆందోళనలను చేపట్టారు.

జనసేన అధినేత పవన్ కల్యాణ్ స్పందిస్తూ%్% రామతీర్థం ఘటన చాలా బాధాకరమని చెప్పారు. ఓ వైపు ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో రామమందిరం నిర్మిస్తుంటే మరోవైపు ఏపీలో విగ్రహాలను ధ్వంసం చేస్తున్నారని పవన్ కల్యాణ్ విమర్శించారు. దేవుళ్ల విగ్రహాలు, ఆలయాలపై దాడుల ఘటనలను ఖండిస్తున్నామని తెలిపారు. ఇటువంటి చర్యలు ఇకనైనా ఆగాలని ఆయన అన్నారు.

జనవరి ఒకటి నుండి రోడ్డెక్కనున్న పల్లె వెలుగు బస్సులు

విజయవాడ : జనవరి ఒకటి నుండి పల్లె వెలుగు బస్సులను నడుపుతామని ఆర్‌టిసి ఎండి కృష్ణబాబు ప్రకటించారు. బుధవారం ఎండి కృష్ణబాబు మాట్లాడుతూ.. మరోసారి తెలంగాణలో ఒప్పందం ఉంటుందని ఆశిస్తున్నామన్నారు. సంక్రాంతికి 50 శాతం అదనపు చార్జీలతో 3,607 అదనపు బస్సులను నడుపుతున్నామని తెలిపారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కాంప్లిమెంటరీ బస్‌పాస్ ల సౌకర్యం కల్పిస్తామన్నారు. ఈ ఏడాది ఆర్‌టిసికి రూ.2,527 కోట్ల నష్టం వచ్చిందని ఎండి కృష్ణబాబు వివరించారు.

ఆందోళనలతో అట్టుడికించిన వామపక్షాలు

బెజవాడలో అనేక సమస్యలపై పోరుబాటు

విజయవాడ: రాష్ట్ర విభజన తరవాత ఈ ఏడాది విజయవాడలో వామపక్షాల ఆధ్వర్యంలో అనేక ఆందోళనలు జరిగాయి. వామపక్షాలతో పాటు దాని అనుబంధ సంఘాలు కూడా వివిధ సమస్యలపై గళమెత్తాయి. అనేక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుని రావడంతో పాటు ప్రత్యక్ష ఆందోళనలకు దిగాయి. అమరావతి ఆందోళనలో కూడా వామపక్ష పార్టీల నేతలు చురుకుగా పాల్గొన్నాయి. దీంతో విజయవాడ కేంద్రంగా మరోమారు వామపక్షాల్లో ఊపు కనిపించింది. ఉమ్మడి ఎపిలో కూడా ఇంతగా ఆందోళనలు జరిగిన దాఖలాలు లేవు.

ఆస్తి విలువ ఆధారంగా ఇంటి పన్ను విధించే విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సచివాలయాల వద్ద నిరసనలు వ్యక్తం చేశారు. ఇంటి పన్ను, మంచినీరు, డ్రైనేజి చార్జీలను పెంచడాన్ని నిరసిస్తూ పౌర సంక్షేమ సంఘం ఆధ్వర్యాన విజయవాడలోని పలు డివిజన్ల సచివాలయాల వద్ద ధర్నాలు నిర్వహించారు. మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులకు నష్టం చేకూర్చే జివోకు వ్యతిరేకంగా, ఆశ వర్కర్లకు ద్దతుగా, ఆటో కార్మికులకు కనీస వేతనాల అమలు కోసం, కాంట్రాక్ట్,ఔట్ సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనాల అమలు తదితర అంశాలపై గట్టిగానే పోరాడారు. రైతులకు మద్దతుగా వ్యవసాయ చట్టాలను వ్యతిరేకిస్తూ బంద్‌లో పాల్గొన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్లతో పలు సందర్భాల్లో ఆందోళన నిర్వహించారు. విజయవాడ నగరంలో నివాస ప్రాంతాల్లో బార్‌ల ఏర్పాటును వ్యతిరేకిస్తూ ఐద్వా, పిఒడబ్ల్యు, ఎన్ఎఫ్ఐ, మహిళా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహించారు. ప్రధానంగా ఇళ్ల మధ్య వైన్, బారు షాపులు ఎత్తేయాలన్న డిమాండ్‌తో మహిళలు చేపట్టిన ఆందోళన ప్రభుత్వాన్ని కదిలించింది.

ప్రతిపక్ష సిపిఎం, సిపిఐరాష్ట్ర విభజన హామిల అమలు, నవ్యాంధ్రకు ప్రత్యేక హోదా సాధన సమితి ఆధ్వర్యంలో ఉద్యమించాయి. సిపిఎంతో పాటు ఇతర వామపక్ష పార్టీలు ఈ కాలంలో ఇళ్లు, ఇళ్ల స్థలాలు, ప్రభుత్వం మంజూరు చేసిన పట్టాలకు రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించాలని ఆందోళనకు దిగాయి.

సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రతినిధులకు, ప్రభుత్వ అధికారులకు యూనియన్ల ఆధ్వర్యంలో కార్మికులు వినతిపత్రాలు అందించారు. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులుకు కనీస వేతనం రూ. 18 వేలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ ఏడాది పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. మిడ్ డే మీల్స్‌ను ప్రైవేటు సంస్థలకు అప్పగించడాన్ని నిరసిస్తూ రెండు రోజుల నిరాహార దీక్ష నిర్వహించారు. కాంట్రాక్టు విధానం రద్దు చేయాలని, అద్దె బస్సుల స్థానంలో ఆర్టీసీ సంస్థ కొత్త బస్సులు కొనుగోలు చేయాలని, ప్రభుత్వం బడ్జెట్లో ఆర్టీసీకి ప్రత్యే నిధులు కేటాయించాలని ఆందోళనలు నిర్వహించారు. నష్టపోయిన కౌలు రైతులు తమకు న్యాయం చేయాలని ఆందోళనలు నిర్వహించారు.

ఆలయాల్లో ఆంగ్ల సంవత్సరాదిని జరపాలా?

ఉగాది మాత్రమే కొత్త సంవత్సరంగా సాగాలి

విశాఖపట్టణం,: ఆంగ్ల సంవత్సరాది దేవాలయాల్లో జరుపకపోతే మత సామరస్యానికి విఘాతం కలుగుతుందని కొందరు మేధావులు వితండ, విద్వూర వాదన చేస్తున్నారని హిందూ వాదులు మండిపడ్డారు. హిందూ దేవాలయాల్లో హిందూ ధర్మం, పంచాగం ప్రకారం పూజలు, క్రతువులు, వేడుకలు జరగాలి గానీ గ్రెగేరియన్ క్యాలండర్‌ను బట్టి కాదన్నారు. అన్ని హిందూ దేవాలయాల్లో ఆంగ్ల నూతన సంవత్సర ప్రత్యేక అలంకరణలు, ప్రత్యేక పూజలు చేయవద్దని అన్నారు. హిందూ సాంప్రదాయం ప్రకారం 'ఉగాది' రోజున నూతన సంవత్సరం ప్రారంభం అవుతుంది. హిందూ సాంప్రదాయం ప్రకారం ఆ రోజునే నూతన సంవత్సర పూజలు, వేడుకలు జరుపుకోవాలి.

ప్రపంచీకరణ, పాశ్చాత్య సంస్కృతి ప్రభావం వలన చాలా మంది జనవరి 1న నూతన సంవత్సర వేడుకలు చేసుకుంటున్నారు. అంత మాత్రాన దేవాలయాల్లో కూడా అదే రోజు వేడుకలు చేయాలనటం అసంబద్ధం. జనవరి 1న హిందు వులందరూ దేవాల యాలు సందర్శించ వచ్చని, కానీ దానిని పరామాణికంగా తీసుకోరాదని అన్నారు. ప్రతిరోజూ జరిగే పూజలు చేయవచ్చును. వాటిపై ఎటువంటి నిషేధం, నిబంధన లేదు.

ఇదే విధంగా ఆంగ్ల సంవత్సరాది ప్రత్యేక ప్రార్థనలు మహమ్మదీయుల ప్రార్థనా మందిరాలలో చేయాలని వారు డిమాండ్ చేయగలరా? అంత ధైర్యం వారికి కలదా? దేవాలయాల నిర్వహణ హిందూ సంప్రదాయాలు, శాస్త్రాల ప్రకారమే జరగాలి. కొంతమంది వ్యక్తిగత అభిరుచులు, అలవాట్లు, ఆలోచనల ప్రకారం జరగకూడదన్నారు.

వ్యాక్సిన్ కోసం ప్రపంచం ఎదురుచూపు

కొత్త ఏడాది వైపు ఆశగా ఉన్న ప్రజలు

న్యూఢిల్లీ, నూతన సంవత్సరం ఉదయిస్తున్న వేళ ప్రపంచమంతటా వ్యాక్సిన్ సీజన్ మొదలైంది. ప్రపంచమంతా ఈ మహమ్మారి నుంచి త్వరగా బయటపడాలన్న ఆతృతలో ఉంది. త్వరగా వ్యాక్సిన్ వస్తే ఇక పీడవిరగడ అవుతుందన్న ఆశలో ఉన్నారు. అందరికన్నా ముందు అనుమతులు పొందిన ఫైజర్ సంస్థ బ్రిటన్‌లో టీకాలివ్వడం కూడా మొదలుపెట్టింది. అయితే అక్కడే తీవ్రస్థాయిలో ఉన్న స్ట్రెయిన్ బయటపడడం విశేషంగా చెప్పుకోవాలి. ఇప్పుడు బ్రిటన్‌తో మరోమారు ప్రపంచ సంబంధాలు తెగి పోయాయి. 91వ ఏట అడుగుపెట్టనున్న మహిళ మార్గరెట్ కీనన్ ప్రపంచంలో టీకా తీసుకున్న తొలి వ్యక్తిగా నమోదయ్యారు. 80 ఏళ్లు పైబడినవారికీ, కరోనా సోకితే ముప్పు అధికంగా వుండే అవకాశం వున్నవారికి తొలి దశలో ప్రాధాన్యమిస్తామని బ్రిటన్ ప్రకటించింది. ఇప్పుడు టీకాలు తీసుకుంటున్నవారికి మూడు వారాల తర్వాత రెండో డోసు అందిస్తారు. తీసుకునేవారి వయసునుబట్టి కాస్త హెచ్చుతగ్గులున్నా, మొత్తంమీద దీని సామర్థ్యం రేటు 95 శాతమని సంస్థ చెబుతోంది. కరోనా మోగిస్తున్న మరణమృదంగాన్ని చూసి బెంబేలెత్తిన బ్రిటన్ మొన్న అక్టోబర్‌లోనే చట్టాన్ని సవరించి అత్యవసర అనుమతులిచ్చే అధికారాన్ని ఔషధ నియంత్రణ వ్యవస్థకు కట్టబెట్టింది. యూరప్‌లో మిగిలిన దేశాలతో పోలిస్తే బ్రిటన్‌లోనే కరోనా మృతులు అత్యధికం. అక్కడ 62,000కు పైగా జనం మరణించారు. బ్రిటన్ ఇచ్చిన అనుమతి రాజకీయ పరమైనదే తప్ప, శాస్త్రీయ ప్రాతిపదిక వున్నది కాదన్న విమర్శలు కూడా వున్నాయి. బ్రిటన్ నమూనాను అనుసరించవద్దంటూ యూరప్ దేశాల్లోని నిపుణులు అక్కడి ప్రభుత్వాలను హెచ్చరిస్తున్నారు. కరోనా ఉధృతి అధికంగా వున్నప్పుడు మన దేశం, మరికొన్ని దేశాలు రెమ్‌డెసివిర్ వినియోగానికి అనుమతిం చాయి. అది అప్పటికే వినియోగంలో వున్న యాంటీ వైరల్ ఔషధం కనుకే ఆ నిర్ణయం తీసుకున్నారు.

మరోపక్క అమెరికా సైతం దాన్ని అనుమతించేందుకు రెడీ అవుతోంది. అక్కడ కూడా టీకాల కార్యక్రమం ప్రారంభమవుతుంది. దాన్ని మన దేశంలో అందించడానికి కూడా ఫైజర్ అనుమతి కోరుతోంది. ఇంకా ఆస్ట్రాజెనెకా, మోడెర్నా, ఆక్స్‌ఫర్డ్ తదితర ఫార్మస్థీలు రూపొందించిన వ్యాక్సిన్‌లు తుదిదశ పరీక్షల్లో వున్నాయి. భారత్ బయోటెక్, సీరమ్ సంస్థలు తమ టీకాలకు అత్యవసర అనుమతులివ్వాలని కేంద్ర ఔషధాల ప్రమాణ నియంత్రణ సంస్థ సీడీఎస్‌సీను కోరాయి. సాధారణంగా వ్యాక్సిన్‌లను అనుమతించడం అంత తేలిగ్గా జరగదు. వేర్వేరు దశల్లో జరిపిన పరీక్షల డేటాను నిపుణులు నిశితంగా పరిశీలించాకే అది సాధ్యం. ఇదిగాక వచ్చిన డేటాపై లాన్సెట్ వంటి అంతర్జాతీయ వైద్య శాస్త్ర పత్రికల్లో ప్రపంచ వ్యాప్తంగా వున్న సహచర నిపుణుల సమీక్షలు జరుగుతాయి. ఆ డేటాపై వారి అభిప్రాయాలు, సందేహాలు, అభ్యంతరాలు వెల్లడయ్యాక అవస రమైతే తదుపరి పరీక్షలు జరుపుతారు. సాధారణంగా ఏ ప్రభుత్వమైనా ఆ తర్వాతే టీకాలకు అనుమతిస్తుంది. వ్యాక్సిన్‌లు అత్యంత సురక్షితమైనవని, వాటివల్ల కలిగే దుష్ఫలితాలు తక్కువని తేలితే తప్ప ఔషధ నియంత్రణ సంస్థలు అనుమతులు మంజూరు చేయవు. ప్రయోగాత్మక పరీక్షలన్నీ నిపుణుల నిత్య పర్యవేక్షణలో జరుగుతాయి. పరీక్షల సమయంలో బయటపడని సమస్యలు కూడా క్షేత్ర స్థాయిలో టీకాలిచ్చినప్పుడు ఏర్పడవచ్చు. అందుకే ఏ వ్యాక్సిన్‌కైనా అనుమతులు రావడానికి కనీసం ఒకటి రెండేళ్లు పడుతుంది. కొత్తగా రూపొందిన ఔషధం విషయంలో అలా చేయడం అసాధ్యం. ఏ దేశమైనా పౌరుల ప్రాణాలను అత్యంత విలువైనవిగా భావిస్తుంది.

వ్యాక్సిన్ తీసు కున్నవారు ఆరోగ్యపరంగా చిక్కుల్లో పడితే ఆ వ్యాక్సిన్‌ను ఉత్పత్తి చేసిన సంస్థ మాత్రమే కాదు... అనుమతించిన ఔషధ నియంత్రణ సంస్థ కూడా సమస్యలు ఎదుర్కొనక తప్పదు. బ్రిటన్ కేవలం మూడు వారాల వ్యవధిలోనే ÷ఫైజర్ వ్యాక్సిన్‌కు అనుమతులిచ్చింది. ఇప్పుడు అమెరికా సైతం ఆ తోవనే ఎంచుకుంది.

మన దేశంలో ఇప్పటికైతే అత్యవసరంగా అనుమతించే విధానం లేదు. వ్యాక్సిన్‌వల్ల కలిగే లబ్ధి, తలెత్తగల సమస్య మధ్య వుండే నిష్పత్తి ఆధారంగా మాత్రమే ఇంతవరకూ అనుమతులిస్తున్నారు. భారత్ బయోటెక్, సీరమ్‌ల వ్యాక్సిన్‌ల విషయంలో ఆచితూచి వ్యవహరించాలన్న అభిప్రాయమే ఔషధ నియంత్రణ డైరెక్టర్ జనరల్‌కు వున్నట్టుంది. కనుకనే ఆ రెండు వ్యాక్సిన్‌లూ ఇంకా పరిశీలన దశలోనే వున్నాయి. ఔషధాన్ని అనుమతించడానికి కనీసం రెండు వారాల వ్యవధి తీసుకోవడం, ఈలోగా నిశితంగా పరిశీలించడం మన దేశంలో అనుసరిస్తున్న విధానం. ఒక విధంగా ఇది మంచిదే. ఎందుకంటే అమెరికా వంటి దేశాలతో పోలిస్తే మన దేశంలో కరోనా తీవ్రత చాలా తగ్గింది. ఆ వైరస్ వ్యాప్తి మూడునెలల క్రితంతో పోల్చినా ఎంతో మందగించింది. అయితే వ్యాక్సిన్‌లు వంద శాతం సురక్షితమని అనుకోరాదన్నదే నిపుణుల హెచ్చరిక.

ఆ ముగ్గురు తోకలేని కోతుల లాంటి వారు



అమరావతి: జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్‌పై ఏపీ మంత్రులు చేసిన వ్యాఖ్యలపై ఆ పార్టీ నేత శివశంకర్ స్పందించారు. ఈ సంద ర్భంగా ఆయన బుధవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వెనుక ఉన్న ముగ్గురు మంత్రులు.. వెల్లంపల్లి శ్రీనివాస్, కొడాలి నాని, పేర్ని నాని.. ఈ ముగ్గురు తోకలు కత్తిరించిన కోతులులాంటివారని అభివర్ణించారు. వారికి మంత్రివర్గ సమిష్టి బాధ్యతలు తెలియవని, ప్రజాస్వామ్యం గానీ, రాజ్యాంగంలోని ఓనమాలు తెలియని మంత్రులని విమర్శించారు. వారు ప్రాచీనయుగంలో పుట్టవలసినవాళ్లని అన్నారు. ఈ యుగంలో పుట్టడం ఆంధ్రరాష్ట్ర ప్రజల దౌర్భాగ్యమని అన్నారు.

కొడాలి నాని బూతులు మాట్లాడుతూ.. వ్యక్తిగత దూషణలకు వెళుతున్నారని, ప్రజా సమస్యలపై మాట్లాడడంలేదని శివశంకర్ విమర్శించారు. మంత్రులు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలన్నారు. బూతులు మాట్లాడేవారిని పక్కన పెట్టుకుని సీఎం జగన్ పరిపాలన సాగిస్తున్నారని విమర్శించారు. 19 లక్షల మంది రైతులకు నష్టం జరిగిందని వ్యవసాయ శాఖ మంత్రి కన్నబాబు అసెంబ్లీ సాక్షిగా చెప్పారని...ఇప్పుడు 11 లక్షల మంది రైతులని చెబుతున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో రైతుల సమస్యను గాలికొదిలేశారని, నివర్ తుఫాన్ వచ్చినప్పుడు తడిసిన ధ్యాన్యాన్ని కొనుగోలు చేస్తానని ముఖ్యమంత్రి చెప్పారని.. ఇప్పుడు మిల్లర్లు శాసిస్తున్నారని, రైతులు రోడ్డుపై ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా వ్యక్తిగత దాడులు ఆపాలని, నివర్ నష్టపరిహారం రైతులకు తక్షణమే ఇవ్వాలని శివశంకర్ డిమాండ్ చేశారు.

ఉచిత వైద్యం కోసం బీజేపీ ఎంపీ రాజీనామా ఉపసంహరణ



అహ్మదాబాద్: 24 గంటల్లోనే బీజేపీ ఎంపీ మన్సుఖ్ వాసవ తన రాజీనామాను ఉపసంహరించుకున్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సీఆర్ పాటిల్, సీఎం విజయ్ రూపానీ జోక్యంతోనే ఈయన రాజీనామాను ఉపసంహరించుకున్నట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'కేవలం ఆరోగ్య సమస్యలు ఉండటం కారణంగానే రాజీనామా చేశాను. సీఎంతో కూడా ఇదే విషయంపై చర్చించాను. ఎంపీగా కొనసాగితేనే వెన్ను నొప్పి, గొంతు నొప్పికి ఉచితంగా వైద్యం అందుతుని పార్టీ సీనియర్లు తెలిపారు. ఎంపీ సభ్యత్వానికి రాజీనామా చేస్తే ఇది కుదరదన్నారు. నన్ను విశ్రాంతి తీసుకోమన్నారు. తనవంతు ఇతరులు నియోజకవర్గ బాధ్యతలు చూస్తారని తెలిపారు. పార్టీ నేతల నుంచి హామీ లభించడంతో నేను రాజీనామాను ఉపసంహరించుకున్నారు. ఎంపీగా కొనసాగుతాను. ప్రజలకు సేవ చేస్తాను." అని మన్సుఖ్ ప్రకటించారు. గుజరాత్ భరూచ్ లోక్‌సభ స్థానం నుంచి మన్సుఖ్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కొంత కాలంగా స్థానికంగా ఉండే సమస్యలపై ఆయన గళమెత్తుతున్నారు. అయినా వాటికి పార్టీ నుంచి స్పందన రావడం లేదు. దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన ఆయన పార్టీకి రాజీనామా చేశారు.

ఫైజర్ టీకా తీసుకున్న నర్సుకు కరోనా కాటు..!

కాలిఫోర్నియా: ఫైజర్ కరోనా టీకా వేయించుకున్న వారం తరువాత ఓ నర్సు కరోనా బారిన పడ్డారు. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా ఫేస్ బుక్ ద్వారా వెల్లడించారు. అమెరికాలోని క్యాలిఫోర్నియా రాష్ట్రానికి చెందిన మాథ్యూస్. మరుసటి రోజు మ్యాథ్యూస్ కరోనా టెస్టు చేయించుకోగా.. రిపోర్టుల్లో పాజిటివ్ అని తేలింది. అయితే..ఇటువంటి ఘటన అనూహ్యమైనదేమీ కాదని స్థానిక అంటువ్యాధుల నిపుణుడు ఒకరు వ్యాఖ్యానించారు. 'క్లినికల్ ట్రయల్స్‌లో తెలిసిందేంటంటే..టీకా తీసుకున్న 10 నుంచి 14 రోజుల తరువాతే మన రోగనిరోధక శక్తి(ఇమ్యునిటీ) కరోనాను ఎదుర్కొనేందుకు పూర్తిసా యిలో సిద్ధమవుతుంది. తొలి డోసు తీసుకున్నాక. .మనలో ఇమ్యునిటీ 50 శాతం సామర్థ్యాన్ని..రెండు డోసు తరువాత 95 శాతం శక్తిని సంతరించుకుంటుంది' అని ఆయన వివరించారు. ఈ నేపథ్యంలో కరోనా టీకా తీసుకున్నాక కొంతకాలం పాటు భౌతిక దూరం పాటించడం, మాస్కు ధరించడం వంటి నియమాలు తప్పనిసరిగా పాటించాలని నిపుణులు సూచిస్తున్నారు.

కరోనా వ్యాక్సిన్ వేయించుకున్న కమలాహారిస్

ఇది సురక్షితమైందని వ్యాఖ్య

వాషింగ్టన్, అమెరికా వైస్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన కమలా హారిస్ మంగళవారం కరోనా వ్యాక్సిన్ మొదటి డోసును తీసుకున్నారు. వ్యాక్సిన్‌పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు వ్యాక్సిన్ తీసుకున్నట్లు ఆమె పేర్కొన్నారు. వాషింగ్టన్ డీసీలోని యునైటెడ్ మెడికల్ సెంటర్‌లో మోడెర్నా వ్యాక్సిన్‌ను వైద్య నిపుణులు ఇవ్వగా.. అమెరికా మీడియా ప్రత్యక్ష ప్రసారం చేసింది. ఈ సందర్భంగా కమలా హారిస్ మాట్లాడుతూ కరోనా మహమ్మారికి వ్యతిరేకంగా టీకా వేసుకునేలా ప్రతి ఒక్కరికి ప్రోత్సహించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా ఎలాంటి నొప్పి ఉండదని, సురక్షితమైందని చెప్పారు. టీకా ప్రాణాలను కాపాడడానికి సంబంధించిందని పేర్కొన్నారు. శాస్త్రవేత్తలను తాను విశ్వస్తున్నానన్నారు. టీకాను తయారు చేసి, ఆమోదించింది వారేనన్నారు. తాను టీకా రెండో డోసు తీసుకునేందుకు ఆసక్తిగా ఎదురు చూస్తున్నానని చెప్పారు. అలాగే ఆమె భర్త డౌగ్ ఎమ్హాఫ్ కూడా టీకా తీసుకున్నట్లు పేర్కొన్నారు. అమెరికాలో కొవిడ్ వ్యాక్సిన్ ఫైజర్ మోడెర్నా వ్యాక్సిన్లకు అత్యవసర అనుమతి ఇచ్చిన తర్వాత అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన జోబైడ్, అంటు వ్యాధుల నిపుణుడు ఆంథోనీ ఫౌసీ, హెల్త్ అండ్ హ్యూమన్ సర్వీసెస్ సెక్రెటరీ అలెక్స్ అజార్ సైతం వ్యాక్సిన్‌ను తీసుకొని ప్రజలకు వ్యాక్సిన్‌పై అమెరికా ప్రజలకు భరోసా ఇచ్చారు. త్వరలోనే వీరందరికీ వ్యాక్సిన్ రెండో డోసు ఇవ్వనున్నారు.

నందంది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే: కొల్లు రవీంద్ర

అమరావతి,: కడపలో జరిగిన టిడిపినేత నందం సుబ్బయ్య హత్య ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే అని టీడీపీ పొలిట్ బ్యూరో సబ్యులు, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. బడుగు, బలహీనవర్గాలు టీడీపీ పక్షాన ఉన్నాయన్న అక్కసుతోనే జగన్ ప్రభుత్వం ఆయా వర్గాలపై దాడులకు తెగబడుతోందని ఆరోపించారు. బలహీనవర్గాల్లోని నాయకత్వాన్ని అణచివేయడానికి జగన్ ప్రభుత్వం హత్యా రాజకీయాలు మొదలుపెట్టిందని మండిపడ్డారు. ప్రభుత్వ అవినీతిని ప్రశ్నించాడన్న అక్కసుతో, స్థానిక వైసీపీ ఎమ్మెల్యే, టీడీపీ నేత సుబ్బయ్యను అతికిరాతకంగా హత్య చేయించాడని అన్నారు. సుబ్బయ్య హత్యకు కారకుడైన ఎమ్మెల్యేపై హత్యాయత్నం కేసు నమోదు చేసి అతన్ని తక్షణమే అరెస్ట్ చేయాలని కొల్లు రవీంద్ర డిమాండ్ చేశారు.

కొత్త ఏడాదిలో బ్యాంకులకు వంద సెలవుదినాలు

హైదరాబాద్,డిసెంబర్30 కొత్త సంవత్సరంలో బ్యాంకులకు వందరోజుల సెలవుఉల రానున్నాయి. రెండు, నాలుగో శనివారాలు, ఆదివారాలు, జాతీయ సెలవులు అన్నీ కలుపుకొని వచ్చే ఏడాది బ్యాంకులకు మొత్తం 100 రోజులు సెలవులు వస్తున్నాయి. అందువల్ల సెలవులకు అనుగుణంగా మన కార్యకలాపాలను సరిచూసుకోవాల్సి ఉంటుంది. ప్రతి నెలలో ఏ బ్యాంకులకు ఎన్ని సెలవులు ఉంటాయో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన అధికారిక వెబ్‌సైట్‌లో అప్‌డేట్ చేస్తుంది. అయితే ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా పండుగలు, పర్వదినాలు ఉంటాయి. అందువల్ల బ్యాంకుల సెలవులను ప్రాంతీయ కార్యాలయాల వారీగా అందులో పొందుపరుస్తుంది. 2021 హైదరాబాద్ రీజియన్‌లో బ్యాంకులకు ఎప్పుడు సెలవులు ఉంటాయో ఆర్బీఐ ప్రకటించింది. ఇందులో రెండో శనివారం, నాలుగో శనివారం, ఆదివారాలు, పబ్లిక్ హాలిడేస్ కలిపి 2021లో మొత్తం 100 సెలవులు ఉన్నాయి.

మందు బాబులకు న్యూ ఇయర్ జోష్

వైన్ షాపులు అర్ధరాత్రి 12గంటల వరకు..

బార్లు, క్లబ్ లు రాత్రి 1గంటల వరకు ఓపెన్

హైదరాబాద్,డిసెంబర్30 మందు బాబులకి తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. రేపు (డిసెంబర్ 31) మందు బాబులు ఫుల్లుగా ఎంజాయ్ చేసేందుకు అనుమతులు ఇచ్చింది. రేపు మద్యం షాపులు అర్ధరాత్రి 12గంటల వరకు, బార్లు, క్లబ్ లు రాత్రి 1గంటల వరకు తెరచి ఉంటాయని తెలిపింది. మరీ.. కరోనా మళ్లీ విజృంభిస్తుంది కదా.

కొత్త రకం కరోనా వైరస్ కూడా తెలంగాణలోకి ఎంట్రీ ఇచ్చింది కదా.. ? ఇలా అర్ధరాత్రి వరకు తాగి తందనాలు ఆడితే ఎలా ?? అంటే.. ప్రభుత్వానికి కావాల్సిందే ఆదాయం మాత్రమేనని మరోసారి స్పష్టం చేసింది. ఇక రేపు తాగి వాహనాలు నడిపితే మాత్రం తాట తీస్తామని సైబరాబాద్ సీపీ సజ్జనార్ హెచ్చరించారు. తాగి వాహనాలు నడిపిన వారిని ఉగ్రవాదులతో పోల్చారాయన.

తాగి బండి నడిపితే..వారి ఆఫీసులకు సమాచారం చేరవేస్తామని, మొదటిసారి పట్టుబడితే..రూ. 10 వేలు ఫైన్, ఆరు నెలల జైలు శిక్ష, మూడు నెలల పాటు లైసెన్స్ రద్దు చేస్తామని పోలీసులు ప్రకటించారు. ఇక రెండోసారి పట్టుబడితే..రూ. 15 వేలు జరిమాన, రెండేళ్ల జైలు శిక్ష, శాశ్వతంగా డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేస్తామన్నారు. మరోవైపు..హైదరాబాద్ సిటీలో పోలీసు హై కమాండ్ ఆర్డర్ ప్రకారం.. పలు ప్రాంతాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు.

పేదరికమే అర్హతగా ఇళ్ల పట్టాల పంపిణీ

ఎంఎల్ఏ సంబంగి అప్పలనాయుడు



– బాడంగి : విజయనగరం జిల్లా బాడంగి మండలం ఆకులకట్ట గ్రామ సచివాలయంలో పేద ప్రజలకు స్థానిక ఎమ్మెల్యే సంబంగి వెంకటి చిన అప్పలనాయుడు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. పేదల సొంత ఇంటి కలను నిజం చేసి వారి జీవితాల్లో సంతోషాన్ని నింపే లక్ష్యంగా ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని, వారి ఆదేశాల మేరకు ఈ రోజున పేదరికమే అర్హతగా ఇళ్ల పట్టాలను పంపిణీ చేపట్టామన్నారు. చరిత్రలోనే ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా నిరుపే దలకు పార్టీలకతీతంగా, కులమతాలు చూడకుండా ఇళ్ల పట్టాలను పంపిణీ చేస్తున్నామన్నారు. పేదల సొంతింటి కలను నిజం చేస్తూ ,వారి జీవితాలలో సంతో షాన్ని నింపుతు న్నామని, రన్నారు..అన్ని సదుపాయాలతో పక్కా ఇంటిని కట్టిస్తున్నామన్నారు. అర్హులైన వారు ఇంకా మిగిలి ఉంటే దరఖాస్తు చేసుకున్న 90 రోజులలో ఇళ్ల పట్టాలను మంజూరు చేస్తామని హామీనిచ్చారు. పట్టాలు అందుకున్న మహిళలు ఆనందం వ్యక్తం చేస్తూ తమ సొంతింటి కల ముఖ్యమంత్రి .వై.యెస్.జగన్మోహన్ రెడ్డి వల్లే సాధ్యమైనదని అన్నారు. పక్కా ఇళ్ల పట్టాల పంపిణీలో వైస్సార్సీపీ పార్టీ సర్పంచ్ తెంటు అప్పలనాయుడు ఎంపిటిసి పారాది చిన్నపు దొర పూడి సన్యాసినాయుడు , అధికారులు ఎమ్మార్వో , పంచాయతీ సెక్రటరీ , గ్రామ వాలేంటర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


పార్టీలు..కుల మతాలకు అతీతంగా ఇళ్ళ పట్టాలు పంపిణీ....మాదాసి వెంకయ్య.



.– .టంగుటూరు : రాజకీయ పార్టీలు, కుల, మతాలకు అతీతంగా ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్నట్లు పి డి సి సి బ్యాంక్ చైర్మన్, వైకాపా కొండపి
నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ మాదాసి వెంకయ్య అన్నారు. పేదలందరికీ ఇళ్ల పట్టాలు పంపిణీ కార్యక్రమంలో భాగంగా బుధవారం టంగుటూరు మండలంలోని జమ్ములపాలెం గ్రామములో ఆయన ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకయ్య మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 30 లక్షల మందికి ఒకేసారి ఇళ్ల పట్టాలు అందించి పేదల ఆశాజ్యోతిగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నిలిచారన్నారు. దేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ఒకేసారి 30 లక్షల 75 వేల మందికి ఇళ్ల పట్టాల పంపిణీకి శ్రీకారం చుట్టారన్నారు. పేదోడి సొంతింటి కలను అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర లోపే క్రిస్మస్, ముక్కోటి ఏకాదశి రోజున చేశారన్నారు. పార్టీలకతీతంగా అందరికీ ఇళ్ల పట్టాలు మంజూరు చేస్తుంటే టిడిపి నేతలు కుట్రలు పన్ని అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు . ఇళ్ల పట్టాలు రాలేదని అసంతృప్తి చెందవద్దని అర్హులై ఉంటే అర్జీ పెట్టుకున్న 90 రోజులలో ఇళ్ల పట్టాలు ఇస్తామన్నారు. మహిళల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. తొలుత సొసైటీ అధ్యక్షులు. వైకాపా సీనియర్ నాయకులు మాజీ జెడ్పీటీసీ సభ్యులు స్వర్గీయ రావూరి. అయ్యా వారయ్య చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా అధ్యక్షులు
సోదనగుంట. హరిబాబు,, ఏఎంసి. వైస్ చైర్మన్. చింతపల్లి. హరిబాబు, యం డి వో. జమీముల్ల, ఎమ్మార్వో. హౌసింగ్ డీఈ పి .జయరావు, ఎఇ. శ్రీనివాస రావు, పోలేరమ్మ గుడి చైర్మన్ కే శ్రీనివాస్ రావు,వైకాపా నాయకులు బి రామారావు, బి . అరుణ, రావూరి. ప్రవీణ్, రావూరి. ప్రశాంత్, నరసింహారావు, పాల్గొన్నారు

నూతన సంవత్సర వేడుకలకు ప్రకాశం జిల్లాలో అనుమతులు లేవు

: జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్



– ఒంగోలు : నూతన సంవత్సర వేడుకలకు ప్రకాశం జిల్లాలో ఎలాంటి అనుమతులు లేవని జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ అన్నారు.
ప్రకాశం జిల్లా ప్రజలందరికీ ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.
నూతన సంవత్సర వేడుకలను ప్రజలం దరూ కోవిడ్ 19 నియమ నిబంధనలు పాటిస్తూ వారి ఇంటి వద్దనే ఆనందో త్సాహాలతో జరుపుకోవాలని కోరారు. వ్యాపార, వైన్, బార్ షాప్ ల విషయంలో నిబంధనలు పాటించాలన్నారు. 31-12-2020 వ తేది రాత్రి సమయములో ఈ నిభందనలను పాటించి పోలీస్ వారికి సహకరించవలసినదిగా ప్రజలను కోరుతున్నామన్నారు.
.• తేది 31.12.2020 న రాత్రి నూతన సంవత్సర వేడుకలకు ప్రకాశం జిల్లా పరిధిలో అనుమతులు లేవు. కోవిడ్ ప్రాబల్యం ఉండుట వలన నూతన సంవత్సర వేడుకలు బహిరంగంగా జరపరాదు.
• హైవే మీద రోడ్డులో కేక్ కటింగ్ లు నిషేధం.
• వ్యాపార సంస్థలు, ఇతర షాపులు ది 31.12.2020 రాత్రి పది గంటలకు కచ్చితంగా మూసివేయాలి
. • వైన్ షాపులు ఉదయం11 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు మరియు బార్ అండ్ రెస్టారెంట్లు ఉదయం 10 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు మరియు హోటల్లు ప్రభుత్వ ఆదేశాలు ప్రకారం నడుచుకోవాలి నిర్ణీత సమయం దాటి తెరచి వుంచితే వారిపై చట్టపరమైన మరియు కఠినమైన చర్యలు తీసుకోనబాడును.
• బార్ అండ్ రెస్టారెంట్లలో, హోటళ్లలో అశ్లీల నృత్యాలు నిషేధం మరియు వేడుకల పేరిట మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినా, ఇతరుల మనోభావాలు దెబ్బతినేలా ప్రవర్తించినా కఠిన చర్యలుంటాయి.
• పోలిస్ కమాండ్ కంట్రోల్ నుండి సి.సి. కెమెరాలు ద్వారా జిల్లాలోని అన్ని ప్రదేశాలను నిరంతరం పర్యవేక్షించ బడును
.• జిల్లాలోని అన్ని రహదారులు పై పోలీసు చెక్ పోస్ట్ లను ఏర్పాటుచేసి అక్కడ ఉన్న పోలీస్ సిబ్బంది
బాడీ వార్న్ కెమెరాల ద్వారా తనిఖీలు నిర్వహిస్తారు.
• నిబందనలకు విరుద్దముగా ప్రవర్తించిన వ్యక్తులపై చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోవటం జరుగుతుంది
.• నూతన సంవత్సరం వేడుకల గురించి ఇప్పటివరకు మా దగ్గరకు ఎలాంటి అప్లికేషన్లు రాలేదు

జిహెచ్ఎంసి తరహా వేతనాలు ఇవ్వాలి



– ఖమ్మం : ఖమ్మం నగర పాలక సంస్థ లో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ కార్మికులకు హైద్రాబాద్ జిహెచ్ఎంసి తరహా వేతనాలు ఇవ్వాలని పలువురు విజ్ఞప్తి చేశారు. టిఆర్ఎస్ కెవి కెఎంసి వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఖమ్మం మేయర్‌కు బుధవారం నాడు ఒక విన్నతి పత్రం అందజేశారు. బుధవారం నాడు ఖమ్మం నగర పాలక సంస్థ కౌన్సెల్ సమావేశం సందర్భంగా ఈ మేరకు వారు మేయర్ జి. పాపాలాల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ విషయమై అంతకు ముందు సమావేశంలో డిప్యూటీ మేయర్ బత్తుల మురళి ప్రసాద్ ప్రస్తావన చేశారు. ఔట్ సోర్సింగ్ కార్మికులకు వేతనాలు పెంచాలని హైదరాబాద్‌లోని కార్మికులకు వర్తించే అన్ని సౌకర్యాలు, సదుపాయాలు ఇక్కడా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఖమ్మం మేయర్‌కు వినతిపత్రం అందజేసిన వారిలో టిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంటు కమర్తపు మురళి , కార్పొరేటర్స్ పగడాల నాగరాజు , కార్పొరేట్ కర్నాటక కృష్ణ , హనుమాన్ , బుర్రి వినయ్ కుమార్ ముత్యాల ఫనిధర్ , చిలుకూరి సూర్యం బాబు , వైస్ ప్రెసిడెంట్ పల్లెపొంగ్ రాజు , ట్రెజరర్ మాడుగుల శ్రీనివాస రావు పాల్గొన్నారు.

వైకాపా దూకుడు రాజకీయాలు

చంద్రబాబు వ్యూహం ఏమిటన్నదానిపై ఉత్కంఠ

తిరుపతి ఉప ఎన్నికతో ఢీకొనాలన్న వ్యూహం

అమరావతి,డిసెంబర్29, జగన్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తవుతున్న క్రమంలో రాష్ట్రంలో క్రమంగా రాజకీయాలు మరింత వేడెక్కుతున్నాయి. వైకాపా నేతలు దూకుడుగా సాగుతున్నారు. టిడిపి, జనసేనలు టార్గెట్ చేస్తున్నారు. ప్రజల్లో చొచ్చుకుని పోవడానికి కావల్సిన అన్ని పనులు చేసుకంటూ పోతున్నారు. ఇల్ల పట్టాలు, రైతుభరోసా వంటి అనేక పథకాలు, కార్యక్రమాలు పార్టీకి బలాన్ని పెంచుతున్నాయి. వైకాపా చర్యలతో ఉత్పన్నమవుతున్న పరిస్థితులలో తెలుగుదేశం పార్టీ ఎటువంటి వ్యూహంతో ముందుకు వెళ్లబోతున్నది? ఆ పార్టీ అధినేత చంద్రబాబు తనకు ఎదురవుతున్న సవాళ్లను ఎలా అధిగమించగలరన్నవి చర్చనీయాంశంగా ఉన్నాయి. వైకాపా ఎదురుదాడి రాజకీయాలు ఇప్పుడు టిడిపికి తీరని తలనొప్పిగా మారయి. అలాగే హత్యా రాజకీయాలు కూడా చోటుచేసుకుంటున్నాయి. బీజేపీ విషయంలో మౌనంగా ఉంటున్నప్పటికీ ఆ పార్టీతో తెలుగుదేశం పార్టీకి పూర్వ సంబంధాలు నెలకొనే అవకాశాలు కనుచూపు మేరలో కనిపించడం లేదు. బీజేపీ నుంచి కవ్వింపులు ఉన్నప్పటికీ తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రస్తుతానికి సంయమనం పాటిస్తున్నారు. బీజేపీ విషయంలో ఇలాగే మౌనంగా ఉండిపోతే మొదటికే మోసం వస్తుందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ తీసుకోబోయే రాజకీయ వైఖరిలో తిరుపతి ఉపఎన్నిక ఫలితాల తర్వాత స్పష్టత వస్తుందని అంటున్నారు. వైఎస్ జగన్ పాలనపై ప్రజల్లో వ్యతిరేకత ఏర్పడిందని భావిస్తున్న తెలుగుదేశం పార్టీ ఆ వ్యతిరేకతను తిరుపతి ఉప ఎన్నికల్లో విజయం ద్వారా రుజువు చేయాలనుకుంటోంది. తిరుపతిలో విజయం సాధించకపోయినా వైసీపీ మెజార్టీని గణనీయంగా తగ్గించగలిగితే విజయం సాధించినట్లేనని తెలుగుదేశం పార్టీ భావిస్తోంది. ఈ ఎన్నిక తర్వాత రాష్ట్రంలో బీజేపీ భవిష్యత్ ఎలా ఉండబోతుందన్న విషయంపై కూడా స్పష్టత వస్తుంది. కమలనాథులు లెక్కలు వేసుకుంటున్నట్లుగా ఆ పార్టీ బలం పెరిగితే రాష్ట్ర రాజకీయాలలో దూకుడు పెంచుతుందని, అది తమకు కూడా ముప్పే అని తెలుగుదేశం పార్టీ భావిస్తోంది. అయితే ఇప్పటినుంచే బీజేపీతో తలపడితే అధికార వైసీపీకి మేలు చేసిన వాళ్లమవుతామని, ఆ కారణంగానే సంయమనం పాటిస్తున్నామని చెప్పుకొచ్చారు. బిజెపిని అవసరమైనప్పుడు ప్రత్యేక హోదా, పోలవరం వంటి అంశాలను తెర మీదకు తెచ్చి పోరాడాలన్నది టిడిపి వ్యూహంగా ఉంది. అధికారంలో ఉన్న పార్టీకి ఉపఎన్నికలో కొన్ని వెసులుబాట్లు ఉంటాయి. తిరుపతిలో కూడా ఇదే ఫార్ములా వర్తిస్తుంది. ప్రభుత్వం పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉన్న సందర్భాల్లోనే ఉపఎన్నికల్లో అధికార పార్టీ ఓడిపోతూ ఉంటుంది. తెలంగాణలో జరిగిన దుబ్బాక ఉపఎన్నిక ఇందుకు ఉదాహరణ. సంక్షేమ పథకాల వల్ల లబ్ధి పొందుతున్న వాళ్లు తమతోనే ఉంటారు గనుక తిరుపతిలో తమ గెలుపు నల్లేరుపై నడక వంటిందని వైసీపీ విశ్లేషించుకుంటోంది. నూతన సంవత్సరంలో జరిగే తిరుపతి ఉపఎన్నిక ఫలితం తర్వాత ఆంధ్రప్రదేశ్ రాజకీయ ముఖచిత్రంపై స్పష్టత వస్తుంది.

అమెరికాలోనూ కొత్త స్ట్రెయిన్ ఆనవాళ్లు

కొలరాడోలో గుర్తించినట్లు స్పష్టంచేసిన అధికారులు

వాషింగ్టన్, బ్రిటన్‌లో బయటపడిన కరోనా కొత్త స్ట్రెయిన్ ఇప్పుడు వేగంగా ఇతర దేశాలకు వ్యాపిస్తుండడం ఆందోళన కలిగించే విషయం. కొవిడ్1÷-ఖ9 కంటే కూడా 70 శాతం వేగంగా వ్యాపించే కొత్త స్ట్రెయిన్ మరోసారి ప్రపంచ దేశాలను భయం గుప్పిట్లో నెట్టేసింది. ఇప్పటికే భారత్ సహా పలు దేశాల్లో స్ట్రెయిన్ కేసులు వెలుగులోకి రాగా.. తాజాగా అగ్రరాజ్యంలో కూడా ఓ కేసు నమోదైంది.

అమెరికాలోని కొలరాడోలో మంగళవారం స్ట్రెయిన్ కేసు గుర్తించినట్లు ఆ రాష్ట్ర గవర్నర్ జారెడ్ పోలిస్ వెల్లడించారు. కొత్త స్ట్రెయిన్ కేసును కొలోరాడో స్టేట్ లేబొరేటరీ, సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్(సీడీసీ) కూడా ధవీకరించాయి. 20 ఏళ్ల ఓ యువకుడిలో ఈ వైరస్‌ను గుర్తించినట్లు రాష్ట్ర ఆరోగ్యశాఖ అధికారులు స్పష్టం చేశారు. అయితే, ఆ యువకుడికి ఎలాంటి ట్రావెల్ హిస్టరీ లేకపోవడంతో అతనికి స్ట్రెయిన్ ఎలా సోకిందనే విషయం ఆరోగ్యశాఖ అధికారులకు అంతుచిక్కడం లేదు. ప్రస్తుతం బాధితుడిని డెన్వెర్‌లో ఐసోలేషన్‌లో ఉంచి పరీక్షిస్తున్నట్లు వైద్యశాఖ అధికారులు వెల్లడించారు. అలాగే అతని ప్రైమరీ కాంటాక్ట్‌ను గుర్తించే పనిలో ఉన్నట్లు తెలిపారు. ఇక ఇప్పటికే స్ట్రెయిన్ వ్యాప్తిని అరికట్టడానికి యూకే నుంచి వచ్చేవారికి సీడీసీ.. కొవిడ్1÷-ఖ9 నెగెటివ్ సర్టిఫికేట్ తప్పనిసరి చేసింది. ఇదిలా ఉంటే.. అగ్రరాజ్యంలో విలయతాండవం చేస్తున్న కరోనా ఇప్పటికే సుమారు రెరడు కోట్ల మందికి ప్రబలింది. దాదాపుగా 21 లక్షల మంది ఈ టీకాలను తీసుకున్నారు. అయితే, క్యాలిఫోర్నియాకు చెందిన మాధ్యు డబ్ల్యూ అనే ఓ నర్స్ ఇటీవలే వ్యాక్సిన్ తీసుకున్నారు. వ్యాక్సిన్ తీసుకున్న వారం రోజుల్లో అయన కరోనా బారిన పడ్డారు. వ్యాక్సిన్ తీసుకున్నాక తీవ్రమైన తలనొప్పి, చలి జ్వరం వంటివి రావడంతో కరోనా టెస్టులు నిర్వహించారు. ఈ టెస్టుల్లో పాజిటివ్ అని తేలింది. పాజిటివ్ వచ్చినందువలన భయపడాల్సిన అవసరం లేదని ఫైజర్ కంపెనీ చెప్తున్నది.

అమరావతే రాజధానిగా ఉండాలి: చలసాని



అమరావతి: రాష్ట్ర విభజనతో ఆంధ్రప్రదేశ్‌కి అన్యాయం జరిగిందని ప్రత్యేక హోదా సాధన కమిటీ అధ్యక్షుడు చలసాని శ్రీనివాస్ అన్నారు. అమరావతిలో రైతులను కలిసి అమరావతి ఉద్యమానికి చలసాని శ్రీనివాస్ మద్దతు తెలిపారు. మందడంలో అమరావతి ఉద్యమకారులను పరామర్శించి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 'రాష్ట్రం విడిపోయాక ఎన్నో ఇబ్బందుల్లో అమరావతి రాజధానిగా ప్రకటించారు. ఆనాడు ప్రతిపక్షంతో సహా అన్ని రాజకీయ పార్టీలు అమరావతి రాజధానిగా అంగీకరించాయి. నా లాంటి వాళ్ళు రాజమండ్రి రాజధానిగా ఉండాలని కోరుకున్నాం. వైసీపీ అధికారంలోకి వచ్చాక మూడు రాజధానులు, 13 రాజధానులు అని మాట్లాడటం సరికాదు.

మాకు అభివృద్ధి వికేంద్రీకరణ ముఖ్యం. హిందూపురం నుంచి ఇచ్ఛాపురం వరకు అభివృద్ధి వికేంద్రీకరణ జరగాలి' అని ఆకాంక్షించారు.'అమరావతి ఒక గొప్ప నగరంగా అభివృద్ధి చెందుతుంది. ఆనాడు 30 వేల ఎకరాలు కావాలని జగన్ అన్నారు. రాజధాని అనేది రాష్ట్రానికి మధ్యలో ఉండాలి అన్నారు. ఈనాడు ముఖ్యమంత్రి ఎందుకు వెనకడుగు వేస్తున్నారో తెలియడం లేదు. అమరావతిలో ప్రారంభమైన భవనాలకు మరో 10 వేల కోట్లు వెచ్చిస్తే అవి పూర్తి అవుతాయి. అమరావతి ఉద్యమంలో రైతులు చనిపోయినా జగన్ పట్టించుకోవడం లేదు. ఆత్మ క్షోభతో రైతులు చనిపోతే వారిని హేళన చెయ్యడం సరికాదు. అమరావతి స్మశానం, ఎడారి, ముంపు ప్రాంతం అన్నారు. ఇలాంటి చోట పేదలకి ఇళ్ల స్థలాలు ఎలా ఇవ్వాలనుకున్నారు..?' అని చలసాని ప్రశ్నించారు.

కల్లుతో పలు వ్యాధులు దూరం : మంత్రులు



నాగర్‌కర్నూల్ : కల్లు ప్రకృతి ప్రసాదించిన వరమని ఎక్సైజ్ శాఖ మంత్రి పి.శ్రీనివాస్ గౌడ్ అన్నారు. జిల్లాలోని నాగర్‌కర్నూల్, తెలకపల్లి ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయాలను వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ..క్యాన్సర్, కిడ్నీ, బీపీలాంటి వ్యాధులకు, అమ్మవారు వచ్చినా కల్లు ఔషధంగా పని చేస్తుందన్నారు. రూ.3.70 కోట్ల ఈత మొక్కలను నాటాం. హైదరాబాద్‌లో నీరా కేంద్రం ఏర్పాటు చేశామని తెలిపారు.సాంప్రదాయ నీరా పాలసీ తీసుకొచ్చాం. ఒక్క మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లాలోనే రూ.150, 200కోట్లు వెచ్చిస్తున్నామని తెలిపారు. చదువుతోనే అభివృద్ధి అని నాడే అంబేద్కర్, పూలే చెప్పారు. వారి స్ఫూర్తితో తెలంగాణలో టీఆర్ఎస్ ప్రభుత్వం మెరుగైన విద్యను అందిస్తుందన్నారు. ఫిబ్రవరిలో ఉద్యోగాల నియామకాలు చేపడుతామని స్పష్టం చేశారు. మంత్రి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ..ఫిబ్రవరి నుంచి 70వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ల జారీ చేస్తామన్నారు. ప్రపంచంలో 158 రకాల స్కిల్డ్ పనులు ఉన్నాయి. కేటీఆర్ కృషివల్ల 7 లక్షల మందికి ఐటీ ఉద్యోగాలు వచ్చాయని తెలిపారు .వ్యవసాయం ప్రపంచానికి అన్నం పెట్టే రంగం. ఎకరం సాగు చేసి నాలుగైదు లక్షలు సంపాదించుకోవచ్చని సూచించారు. అలాగే వ్యవసాయ శాఖను ఆధునీకరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. మరో నాలుగైదు ఏళ్లల్లో రైతులకు ఆడపిల్లలను ఇచ్చి పెండ్లిళ్లు చేసే పరిస్థితులు ఏర్పడ్డతాయని చెప్పారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, ఎమ్మెల్సీ గోరెటి వెంకన్న, జడ్పీ చైర్మన్ పద్మావతి, జిల్లా కలెక్టర్ ఎల్. శర్మన్, డీసీసీబీ డైరెక్టర్ జక్కా రఘునందన్ రెడ్డి, టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బైకని శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని మోదీకి లేఖ రాసిన ఎంపీ రాఘురామ



తూ.గో.జిల్లా: ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఎంపీ రాఘురామ కృష్ణంరాజు లేఖ రాశారు. ఆంధ్రప్రదేశ్‌లో 18 నెలల నుంచి హిందూ దేవాలయాలపై దాడులు పెరిగాయన్నారు. ఇప్పటి వరకు వంద ఆలయాలపై దాడులు చేశారని ఆ లేఖలో పేర్కొన్నారు. తాజాగా విజయనగరం జిల్లాలో దుండగులు శ్రీరాముని విగ్రహం ధ్వంసం చేసి.. తలనరికి ఎత్తుకుపోయారని తెలిపారు.

హిందూ ఆల యాలపై దాడుల విషయంలో.. .కేంద్రం కమిటీని నియమించాలని రఘురామ కృష్ణమరాజు ఆ లేఖలో పేర్కొన్నారు.

కేంద్ర ప్రభుత్వం కొత్త ఆదేశాలు

కోవిడ్ వేళ న్యూ ఇయర్ సంబరాలను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కొత్త ఆదేశాలు జారీ చేసింది. కొత్త రకం కరోనా స్ట్రెయిన్ వ్యాప్తి అడ్డుకునేందుకు ఆ ఆంక్షలను అమలు చేసే విధంగా అన్ని రాష్ట్రాలకు కేంద్రం సూచనలు చేసింది. స్థానికంగా పరిస్థితులను అంచనా వేసి.. ఈనెల 30, 31వ తేదీతో పాటు జనవరి ఒకటో తేదీని ఆ ఆంక్షలను అమలు చేయాలని కేంద్రం తన ఆదేశాల్లో పేర్కొన్నది. అయితే తుది ఆదేశాలను మాత్రం ఆయా రాష్ట్రాలకే కేంద్రం వదిలివేసింది.

దేశంలో గత కొన్నాళ్ల నుంచి కోవిడ్ యాక్టివ్ కేసుల సంఖ్య తగ్గుతున్నదని, మూడున్నర నెలల నుంచి ఆ తగ్గుదల కనిపిస్తోందని, కానీ ఇటీవల యూరోప్‌తో పాటు అమెరికాలో కొత్త స్ట్రెయిన్ కేసులు నమోదు అవుతున్నాయని, ఇలాంటి సమయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని, దేశంలో కఠినమైన రీతిలో నిఘా ఉండాలని కేంద్ర ప్రభుత్వ అధికారి ఒకరు ఆయా రాష్ట్రాలకు లేఖ రాశారు. న్యూ ఇయర్ సందర్భంగా నిర్వహించే భారీ వేడుకలను నియంత్రించాలని, శీతాకాలం కావడం వల్ల కూడా వైరస్ ప్రబలే ఛాన్స్ ఉందని, అయితే సూపర్ స్ప్రెడర్‌ను అదుపు చేసేందుకు కఠిన ఆంక్షలు అమలు చేయడం అవసరమని, జనం ఎక్కువ సంఖ్యలో గుమ్మిగూడే ఈవెంట్లను రద్దు చేయాలని ఆ అధికారి తన లేఖలో సూచించారు.

జనవరి 31 వరకూ 'మహా' ఆంక్షలు

ముంబై: యూకేలో కరోనా కొత్త స్ట్రెయిన్ వ్యాప్తి నేపథ్యంలో మహారాష్ట్ర ప్రభుత్వం ముందు జాగ్రత్తలు తీసుకోవాలని నిర్ణయించింది. లాక్‌డౌన్ ఆంక్షలను జనవరి 31 వరకూ పొడిగిస్తున్నట్టు బుధవారం ప్రకటించింది. దీనికి ముందు డిసెంబర్ 31 వరకూ లాక్‌డౌన్ విధిస్తున్నట్టు నవంబర్ 27న రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

'డిసెంబర్ 22 నుంచి 2021 జనవరి 5 వరకూ రాత్రి 11 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకూ రాష్ట్రంలోని అన్ని మున్సిపల్ కార్పొరేషన్లలోనూ నైట్ కర్ఫ్యూ అమలు చేస్తున్నాం. ఆ ప్రకారం ఐదుగురు వ్యక్తులకు మించి ఒకచోట గుమిగూడరాదు' అని రెవెన్యూ అండ్ ఫారెస్ట్ శాఖ, డిజాస్టర్ మేనేజిమెంట్, రిలీఫ్ అండ్ రిహాబిలేషన్ ఒక ప్రకటనలో తెలిపాయి.కాగా, మహారాష్ట్రలో మొత్తం కోవిడ్ కేసుల సంఖ్య 19,25,066కు చేరుగోగా, 18,20,021 మంది డిశ్చార్చి అయ్యారు. 55,672 యాక్టివ్ కేసులున్నాయి. మృతుల సంఖ్య 49,373కు చేరింది. రికవరీ రేటు 94.54గా ఉంది.

పాశ్చాత్యం వద్దు.. భారతీయ పేర్లే ముద్దు




న్యూఢిల్లీ: శునక దళమైన కే9 టీమ్‌లోని శునకాలకు పాశ్చాత్య పేర్లు పెట్టే సాంప్రదాయానికి ఇండో టిబెటన్ బార్డర్ పోలీస్ ఫోర్స్ గట్టిగా గుడ్‌బై చెప్పింది. ఇకను టీమ్‌లోని శునకాలకు కేవలం భారతీయ పేర్లే పెట్టాలని నిర్ణయించింది. ఈ మేరకు ఇటీవల జన్మించిన రెండు కుక్క కూనలకు గాల్వన్, షోక్ అనే పేర్లను ఖరారు చేసింది. డైరెక్టర్ జనరల్ ఎస్ఎస్ దేశ్వాల్ నిర్ణయం మేరకు టీమ్‌లోని శునకాలకు భారతీయ పేర్లు పెట్టాలని నిర్ణయించారు.తాజాగా హర్యానా రాష్ట్రం పంచకులలోని శునకాల జాతీయ శిక్షణా కేంద్రంలో (నేషనల్ ట్రెయినింగ్ సెంటర్ ఫర్ డాగ్స్) %ఖ%9 టీమ్‌లోని పిల్ల శునకాల నామకరణ కార్యక్రమం జరిగింది. అయితే, పాశ్యాత్య పేర్లు వద్దని తీసుకున్న నిర్ణయం మేరకు ఆ 17 కూనలకు భారతీయ పేర్లతోనే నామకరణం చేశారు.వాటికి అనీ-లా, గాల్వన్, ససోమా, చిప్-చాప్, ససేర్, శ్రీజాప్, చార్డింగ్, రెజాంగ్, దౌలత్, సుల్తాన్-చుస్కు, ఇమిస్, రాంగో, యూలా, ముఖ్‌ప్రి, చుంగ్-తుంగ్, ఖార్దుంగి, షోక్ అనే పేర్లు పెట్టారు. పై 17 కుక్క పిల్లలు గాలా అనే మగ శునకం.. ఓల్గా, ఓలేష్య అనే రెండు ఆడ శునకాలకు జన్మించాయని ఐటీబీపీ అధికారుల తెలిపారు.

2021లో బ్యాంకులకు 100 రోజులు సెలవులు.. ఎప్పుడంటే!

హైదరాబాద్: ప్రస్తుతం బ్యాంకు ఖాతా లేనివారెవరూ లేరు. రోజు వారీ జీవితంలో బ్యాంకు లావాదేవీలు జరపడం పరిపాటిగా మారింది. అందువల్ల బ్యాంకులకు ఎప్పుడెప్పుడు సెలవులు ఉంటాయో తప్పనిసరిగా తెలుసుకోవాలి. రెండు, నాలుగో శనివారాలు, ఆదివారాలు, జాతీయ సెలవులు అన్నీ కలుపుకొని వచ్చే ఏడాది బ్యాంకులకు మొత్తం 100 రోజులు సెలవులు వస్తున్నాయి. అందువల్ల సెలవులకు అనుగుణంగా మన కార్యకలాపాలను ప్లాన్ చేసుకోవాల్సి ఉంటుంది.

నాగార్జునసాగర్ ఉపఎన్నికలపై టీఆర్ఎస్ ఫోకస్

నాగార్జునసాగర్,సాగర్ ఉప ఎన్నికకు ముందే రాజకీయ పార్టీల్లో హడావిడి మొదలయ్యింది. పోయిన ప్రతిష్టను కాపాడుకోవాలంటే ఉప ఎన్నికలో విజయం సాధించడం అధికార టిఆర్ఎస్‌కు అనివార్యంగా మారింది. దుబ్బాక, జిహెచ్ఎంసి ఎన్నికల ఫలితాల బూస్ట్‌తో బిజెపి దూకుడుగా ఉంది. ఈ క్రమంలో సిఎం కెసిఆర్ తీసుకుంటున్న ప్రజానుకూల విధానలు ఎంతవరకు పనిచేస్తాయన్నది చూడాలి. ఈ క్రమంలోనే టీఆర్ఎస్ నియెజకవర్గంలో ఉన్న రాజకీయ, సామాజిక సమీకరణాలను అంచనా వేస్తోంది. అదే సమయంలో ప్రత్యర్థి పార్టీల అభ్యర్థులను ఢీకొట్టే నేత కోసం అన్వేషణ మొదలుపెట్టింది. దుబ్బాక ఉపఎన్నిక తర్వాత రాజకీయంగా ప్రతికూల పరిస్థితులు వచ్చాయన్న ప్రచారానికి నాగార్జున సాగర్‌లో బ్రేక్ వేయాలన్న ఆలోచనలో టీఆర్ఎస్ ఉందని సమాచారం. అందుకే ఎన్నడూ లేని విధంగా ఈ ఉపఎన్నికను ప్రతిష్ఠాత్మకంగా తీసుకోనుంది. ఉద్యోగులు, నిరుద్యోగుల్లో ఉన్న ఆగ్రహాన్ని చల్లార్చేలా తాజాగా సిఎం కెసిఆర్ తీసుకున్న నిర్ణయాలు కేవలం రానున్న ఉప ఎన్నిక, రెండు ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని తీసుకున్నవే అని విమర్శలు మొదలయ్యాయి. అయితే నిరుద్యోగులు, ఉద్యోగులు కెసిఆర్ నిర్ణయాన్ని ఎలా స్వీకరిస్తారన్నది చూడాలి. కాంగ్రెస్ నుంచి మాజీ మంత్రి జానారెడ్డి పోటీలో ఉంటారన్న ప్రచారం జోరందుకోవడంతో.. ఆయన్ని ఢీకొట్టే నేతలు ఎవరున్నారన్నదానిపై టీఆర్ఎస్‌లో చర్చ మొదలయ్యింది. అయితే జానా ఉంటాడా లేక తన కుమారుడిని బరిలో దింపుతారా అన్నది చూడాలి. ఈ అంశంపై లోతైన చర్చ కూడా పార్టీలో జరుగుతోంది. నల్లగొండ స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ఉన్న తేరా చిన్నపరెడ్డి పేరు టిఆర్ఎస్‌లో ప్రచారంలో ఉంది. 2009 అసెంబ్లీ ఎన్నికల్లో నాగార్జునసాగర్ నుంచి పోటీ చేసి ఓడిపోయారు చిన్నపరెడ్డి. ఆ తర్వాత ఎమ్మెల్సీ అయ్యారు. రెడ్డి సామాజికవర్గ నేత కావడంతోపాటు ఆర్థికంగా బలంగా ఉండటం ఆయనకు కలిసి వచ్చే అవకాశంగా పార్టీలో లెక్కలు వేసుకుంటున్నారు. ఎమ్మెల్సీ పదవీకాలం ఇంకా ఉన్నా.. పార్టీ ఆదేశిస్తే పోటీ చేయడానికి చిన్నపరెడ్డి సిద్ధంగా ఉన్నట్టు ప్రచారం జరుగుతోంది. ఇక అనూహ్యంగా శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి పేరు కూడా తెరపైకి వచ్చింది. ఆయన గతంలో మూడుసార్లు నల్లగొండ ఎంపీగా ఉన్నారు. ఎంపీగా ఉన్న సమయంలో నాగార్జునసాగర్ నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించిన పరిస్థితుల్లో అక్కడి వారితో ఆయనకు మంచి సంబంధాలు ఉన్నాయన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. అయితే ఇప్పటి వరకు పార్టీ నుంచి ఎటువంటి ప్రతిపాదనలు రాలేదని గుత్తా సన్నిహితులు చెబుతున్నారు. బలమైన అభ్యర్థి కావాలని అనుకుంటే.. గుత్తావైపు టీఆర్ఎస్ మొగ్గు చూపినా ఆశ్చర్య పోవాల్సిన అవసరం లేదన్న వాదన వినిపిస్తోంది. జిల్లాకు చెందిన టీఆర్ఎస్ నేత కోటిరెడ్డి పేరు కూడా పార్టీ చర్చలో ఉంది. రేస్‌లో ఆయన పేరు కూడా బలంగా వినిపిస్తున్నట్టు పార్టీ వర్గాల సమాచారం. 2018 ఎన్నికల సమయంలోనే నాగార్జునసాగర్ నుంచి పోటీ చేయడానికి గట్టి ప్రయత్నాలే చేశారు. పైగా కోటిరెడ్డికి మంత్రి జగదీష్‌రెడ్డి అందండలు పుష్కలంగా ఉన్నాయి. పార్టీ అధిష్ఠానం దృష్టికి కోటిరెడ్డి పేరును మంత్రి ప్రతిపాదిస్తున్నట్టు సమాచారం. అయితే అందరి పేర్లను పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ లోతుగా పరిశీలిస్తున్నారని సమాచారం. ఈసారి ఎదురుదెబ్బలు లేకుండా చూసుకోవాలని భావిస్తున్నారు.



ఛాన్స్ తీసుకోవడానికి సిద్ధంగా లేని టీఆర్ఎస్ నాగార్జునసాగర్‌పై నిశిత దృష్టితో ముందుకు సాగేలా ఉంది. సామాజిక సమీకరణాలు ఎవరికి కలిసి వస్తాయి? ఆర్థికంగా ఎవరు బలమైన నాయకుడు? ఇలా ప్రతి అంశాన్నీ క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారి తెలుస్తోంది. అలాగే ఎదుటి పార్టీ నుంచి ఎవరు నిల బడతార్నది

సమాచారాన్ని కూడా సేకరిస్తున్నారు. ప్రధానంగా జానారెడ్డి రంగంలోకి దిగితే కాంగ్రెస్‌కు అనుకూలంగా మారే ఛాన్స్ ఉంది. అందువల్ల బిజెపిలోకి ఆయన తనయుడు వచ్చే ఛాన్స్ ఉండదు. ఒకవేళ జానా తనయుడు బిజెపిలోకి చేరితో జానారెడ్డి రంగంలో ఉండకపోవచ్చు. అయితే రానున్న రోజుల్లో అన్ని పార్టీల రంగు బయటపడనుందని అంచనా వేస్తున్నారు.

సంపాదకీయం

కరోనా గుణపాఠాలు నిత్యకృత్యం కావాలి

ప్రపంచ చరిత్ర గమనాన్ని కరోనా తీవ్రంగా అడ్డుకోవడంతో 2020 ఓ పీడకలలా ప్రపంచ ప్రజలకు మిగిలి పోనుంది. కొత్త సంవత్సరం మొదలవుతున్న వేళకరోనా కొత్త కోరలు చాస్తోంది. బ్రిటన్ స్ట్రెయిన్ భూతం మరోమారు విషం చిమ్ముతోంది. కరోనాలాంటి ఉపద్రవాలు ముస్ముందు కూడా ఉన్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ చేసిన హెచ్చరికలు మానవాళికి నిరంతర పాఠం కావాలి. మనమంతా ఎంతగా పర్యావరణ విధ్వంసానికి పాల్పడుతున్నామో గమనించి ముందుకు సాగాలని 2020 ఓ హెచ్చరిక చేసింది. ఇకపోతే చైనా ఊహాన్‌లో పుట్టిన వైరస్ కారణంగా ప్రపంచమంతా అతలాకుతలమయ్యింది. అలాగే దీనిపై ప్రపంచ దేశాలకు బాసటగా ఉండాల్సిన చైనా ప్రపంచ ఆర్థిక వ్యవస్థ కుదేలవుతుంటే ఆనందంగా ఉంది. ఈ మొత్తం వ్యవహారంలో చైనా దోషి అనక తప్పదు. బ్రిటన్‌లో కొత్తతరహా వైరస్ విజృంభణపైనా అనుమానాలు ఉన్నాయి. ప్రజలు కూడా మారిన ప్రపంచ పరిస్థితులకు అనుగుణంగా తమ జీవనశైలిని మార్చుకుని ముందుకు సాగాల్సి ఉంది. మాస్కులు ధరించడం, శానిటైజర్లు వాడడం, చేతులు శుభ్రంగా కడుక్కోవడం, భౌతికదూరం పాటించడం ఇక మన నిత్యజీవితంలో భాగం కావాలి. అవి భాగం అయితే కరోనాయే కాదు అనేకానేక వ్యాధులనుంచి కూడా దూరంగా ఉంటామని వైద్య నిపుణులు సలహా ఇస్తున్నారు. వ్యాధులకు దూరంగా ఉండగలమన్నారు. ప్రధానంగా శ్వాసకోస వ్యాధులు, అంటువ్యాధులు మనదరి చేరవని అంటున్నారు. 2020 సందేశంతో ముందుకు సాగాలని సూచిస్తున్నారు. ప్రధానంగా విద్యార్థులకు తీరని నష్టం చేకూర్చింది. అయితే ప్రాణం కంటే విద్యా సంవత్సరం ఎక్కువేమీ కాదని అందరూ చెబుతున్నారు. ఇప్పుడున్న పరిస్థితులను బేరీజు వేసుకుని, ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచనల మేరకు ప్రభుత్వం, ప్రజలు, సామాజిక సేవా సంఘాలు, ప్రతి ఒక్కరూ తమవంతుగా చైతన్య కార్యక్రమాలతో ముందుకు సాగాలి. అసలైన పరిస్థితిని అంచనా వేయాలి. మహమ్మారిని దీటుగా ఎదుర్కోవడానికి ఏమేం చేయాలో అవి చేయాలి. పెళ్ళిళ్ళు, పుట్టిన రోజు వేడుకలు, ఇతర సంబరాలు పెరిగి పోతున్న వేళ మనమంతా అప్రమత్తంగా ఉండాల్సిందే. నగలపై, ఖరీదైన వస్త్రాలపై ఉన్న ధ్యాస మాస్కు వాడడం, శానిటైజర్లు పెట్టడం లాంటి కనీస జాగ్రత్తలు పాటించడంపై కానరావడంలేదు. ఇంకో వైపు మాల్స్ తెరిచారు. సినిమా షూటింగులు కూడా మొదలు పెడుతున్నారు. కరోనాను జయించామన్న ధీమాలో రాజకీయ పార్టీలు ఎన్నికలపై శ్రద్ధ పెడుతున్నాయి. ఎన్నికల్లో గెలుపు ఓటములపై వున్న ధ్యాస వాళ్ళకి కరోనా కట్టడిపై లేకుండా పోయింది. ప్రస్తుతం జనాలు సంచరిస్తున్న తీరుచూస్తే కరోనాను ప్రపంచంలో లేకుండా చేశామన్న ధీమాతో కనీస భయం కూడా లేకుండా తిరుగుతున్నారు. రానున్న రెండవదశ ఒక ఎత్తని ఓవైపు హెచ్చరికలు చేస్తున్న తరుణంలో కనీసం కొత్త సంవత్సరంలో అయినా మనం జాగ్రత్తగా ఉండాలి. అధికారులు, ప్రభుత్వాలు, మునిసిపాలిటీలు, పోలీసులు చేయవలసిన పని మనం చేయాలి. మన బాధ్యతలో మనముంటూ .. ఇది మానవులందరికీ సంబంధించిన వ్యవహారంగా చూడాలి. రెండో దశ ఎలా ఉంటుంది అని చెప్పలేకపోయినా మానవుడు అజాగ్రత్తగా ఉంటే మాత్రం మొదటి దశ కంటే భయంకరమైన అనుభవాలను ఎదుర్కోవలసి వస్తుందని బ్రిటన్ స్ట్రెయిన్ అనుభవాలు చెబుతున్నాయి. ఇకనుంచి మనం కోరుకున్నట్టు నడవాలనుకుంటే కుదరదు. జనవరి 30న కేరళలో తొలి కరోనా కేసు బయటపడటంతో పినరయి విజయన్ ప్రభుత్వం అప్రమత్తమైనా..ప్రభుత్వాలు హెచ్చరికలు చేసినా... లాక్‌డౌన్‌లు ప్రకటించినా మన నిర్లక్ష్యమే కొంప ముంచిందని మనమంతా అర్థం చేసుకోవాలి. కరోనా వ్యాప్తిపై ప్రపంచం గగ్గోలు పెడుతున్న సమయంలో ముందస్తు చర్యలు తీసుకుని ప్రధాని మోడీ జాతిని ఉద్దేశించి ప్రసంగించారు.

కరోనా వ్యాప్తి కాకుండా మార్చి 24న జనతా కర్ఫ్యూ పాటించాలన్నారు. కరోనాపై పోరాడుతున్న వైద్యులకు ఇతరుల పట్ల గౌరవ సూచకంగా పళ్లాలు చప్పుడు చేయాలని, చప్పట్లు కొట్టాలని పిలుపునిచ్చారు. అయితే క్రమంగా కరోనా విస్తరిస్తుండంతో మార్చి 25న ప్రపంచంలోనే అత్యంత కఠినతరమైన లాక్‌డౌన్ ప్రకటించక తప్పలేదు. మనమంతా అత్యంత క్రమశిక్షణ కలిగిన సైనికుల్లా ముందుకు సాగాలని కరోనా గుణపాఠం నేర్పింది. ఈ తరహా అలవాట్లు నిత్యకృత్యం కావాలి. కరోనా కట్టడిపై ఎన్ని చర్యలు తీసుకున్నప్పటికీ ప్రపంచవ్యాప్తంగా 8 కోట్లకు పైగా కేసులు నమోదయ్యాయి. 18 లక్షల మంది వరకు మృత్యువాత పడ్డారు. అగ్రరాజ్యం అమెరికా లో అత్యధికంగా 2 కోట్ల వరకు కేసులు నమోదయ్యాయి. మూడున్నర లక్షల మంది మరణించారు. భారత్ ప్రపంచ పట్టికలో రెండో స్థానంలో ఉన్నప్పటికీ జనాభా ఆధారంగా చూస్తే కరోనాని సమర్థంగా ఎదుర్కొ న్నట్టే చెప్పాలి. బ్రెజిల్, బ్రిటన్, ఇటలీ, రష్యా వంటి దేశాలు కూడా కరోనాతో తీవ్రంగా సతమతమయ్యాయి. కరోనా సెకండ్ వేవ్, యూకేలో బయటపడిన కొత్త స్ట్రెయిన్‌తో ఇంకా భయాందో ళనలు తొలగిపోలేదు. ఫైజర్, మోడెర్నా, స్పుత్నిక్ వీ వ్యాక్సిన్‌లు అందుబాటులోకి వచ్చినప్పటికీ అవి ఎంత మేరకు కరోనా వైరస్‌పై ప్రభావవంతంగా పని చేస్తాయోనన్న ఆందోళనల మధ్యే కొత్త ఏడాదిలోకి అడుగుపెడుతున్నాం. ఈ అనుభవాలు మన జీవిత పాఠాలు అయితే కరోనా కానీ, ఇతర మహమ్మారులు దాడి చేసినా ఎదుర్కొనే ధైర్యం రాగలదు. అందుకు ప్రజలే తమ కొత్త కరోనా జీవన విధానాలను అనుసరిస్తూ.. కొనసాగించాలి.

బిజినెస్

బంగారు హెడ్‌ఫోన్స్ ఏ రూ. 80 లక్షలు



ప్యూర్ గోల్డ్‌తో రూపొందించిన కేవియర్ కంపెనీ

యాపిల్ తయారీ తొలి హెడ్‌ఫోన్స్ ధర రూ. 59,900

శాన్‌ఫ్రాన్సిస్కో: ఐఫోన్ల దిగ్గజం యాపిల్ తయారీ తొలి హెడ్‌ఫోన్స్‌ను మరింత విలాసవంతంగా తీర్చిదిద్దింది. రష్యన్ కంపెనీ కేవియర్. ఎయిర్‌పోడ్స్ మాక్స్‌ను స్వచ్ఛమైన బంగారంతో రూపొందించింది. నిజానికి ఎయిర్‌పోడ్స్ మాక్స్ ఇయర్ కప్స్‌ను యాపిల్ కంపెనీ అల్యూమినియంతో తయారు చేస్తోంది. అయితే బాగా ప్రాచుర్యం పొందిన గ్యాడ్జెట్స్‌ను లగ్జరీ ఐటమ్స్‌గా మలిచే రష్యన్ కంపెనీ కేవియర్ వీటిని ప్యూర్ గోల్డ్‌తో రూపొందించింది. అంతేకాకుండా మెష్ హెడ్‌బ్యాండ్‌ను అరుదైన క్రోకొడైల్ లెదర్‌తో అలంకరించింది. వెరసి యాపిల్ హెడ్‌ఫోన్స్ ఖరీదు 1.08 లక్షల డాలర్లుగా ప్రకటించింది. అంటే సుమారు రూ. 80 లక్షలన్నమాట! వినియోగదారుల అభిరుచికి అనుగుణంగా(కస్టమ్ మేడ్) వీటిని పరిమితంగానే తయారు చేయనున్నట్లు కేవియర్ పేర్కొంది. కొత్త ఏడాది(2021)లో ఈ హెడ్‌ఫోన్స్ మార్కెట్లో విడుదలకానున్నట్లు తెలుస్తోంది.

2020: ఎఫ్‌పీఐల పెట్టుబడుల స్పీడ్

- ఈక్విటీలలోకి 22.6 బిలియన్ డాలర్ల పెట్టుబడులు
- వర్ధమాన మార్కెట్లలో చైనా తదుపరి భారత్‌కే అధికం
- నవంబర్‌లో 8 బిలియన్ డాలర్లతో దేశీ స్టాక్స్ కొనుగోలు
- డిసెంబర్‌లోనూ 5 బిలియన్ డాలర్ల పెట్టుబడులు
- చైనా, హాంకాంగ్‌ల నుంచి తగ్గిన పీఈ, వీసీ నిధులు



ముంబై, ఈ కేలండర్ ఏడాది(2020)లో విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్ల(ఎఫ్‌పీఐలు) నుంచి దేశీ క్యాపిటల్ మార్కెట్లలోకి భారీగా పెట్టుబడులు తరలివచ్చాయి. ప్రధానంగా ఈక్విటీలలో ఇప్పటివరకూ 22.6 బిలియన్ డాలర్లు ప్రవహించాయి. ఇవి 2019లో నమోదైన 14.23 బిలియన్ డాలర్లతో పోలిస్తే 58 శాతం అధికంకావడం విశేషం! తద్వారా వర్ధమాన మార్కెట్లలో అత్యధిక ఎఫ్‌పీఐల పెట్టుబడులను ఆకట్టుకున్న దేశంగా చైనా తదుపరి భారత్ నిలిచింది. ఇప్పటివరకూ చైనాకు 104 బిలియన్ డాలర్ల పెట్టుబడులు తరలి వెళ్లాయి. అయితే 2019లో చైనా ఆకట్టుకున్న 132.5 బిలియన్ డాలర్లతో పోలిస్తే ఇవి 21 శాతానికిపైగా తక్కువకావడం గమనార్హం! కొటక్ ఇన్‌స్టిట్యూషనల్ ఈక్విటీస్ రూపొందించిన గణాంకాలివి. కాగా.. 2019లో 4.4 కోట్ల బిలియన్ డాలర్లను ఆకట్టుకున్న రష్యా 2020లో మరింత అధికంగా 12.25 బిలియన్ డాలర్ల పెట్టుబడులను రాబట్టింది. తద్వారా మూడో ర్యాంకులో నిలిచింది. చదవండి: (2021: ముకేశ్ ఏం చేయనున్నారు?)

ఏప్రిల్ నుంచీ జోరు

ఈ ఏడాది ఏప్రిల్ నుంచి డిసెంబర్ రెండో వారంవరకూ చూస్తే దేశీ ఈక్విటీలలోకి రూ. 2 లక్షల కోట్ల ఎఫ్‌పీఐ పెట్టుబడులు ప్రవహించాయి. వీటిలో ఫైనాన్షియల్ సర్వీసుల రంగం రూ. 63,000 కోట్లను ఆకట్టుకోగా.. రూ. 47,000 కోట్ల పెట్టుబడులతో బ్యాంకింగ్ అగ్రభాగాన నిలిచింది. కోవిడ్-19 కారణంగా నిజానికి ఏప్రిల్, మే నెలల్లో ఎఫ్‌పీఐలు నికర అమ్మకందారులుగా నిలిచారు. అయితే నవంబర్‌లో గత 12 ఏళ్లలోలేని విధంగా 8.1 బిలియన్ డాలర్లను ఎఫ్‌పీఐలు ఇన్వెస్ట్ చేశారు. ఇదే నెలలో భారత్ తదుపరి బ్రెజిల్(6.2 బిలియన్ డాలర్లు), దక్షిణ కొరియా(5.2 బిలియన్ డాలర్లు), తైవాన్(4.5 బిలియన్ డాలర్లు) జాబితాలో చేరాయి. ఇక డిసెంబర్‌లోనూ ఇప్పటివరకూ దేశీ ఈక్విటీలలోకి 5 బిలియన్ డాలర్ల పెట్టుబడులు లభించడం ప్రస్తావించదగ్గ అంశం!

చైనా వెనకడుగు

ఈ ఏడాది(2020)లో చైనా, హాంకాంగ్‌ల నుంచి ప్రయివేట్ ఈక్విటీ, వెంచర్ క్యాపిటల్ నిధులు భారీగా క్షీణించాయి. ఈ రెండు ప్రాంతాల నుంచి దేశానికి తరలివచ్చిన పెట్టుబడులు 2019తో పోలిస్తే 72 శాతం పడిపోయాయి.
95.2 కోట్ల డాలర్లకు పరిమితమయ్యాయి. గతేడాదిలో 340 కోట్ల డాలర్ల పెట్టుబడులు లభించాయి. వెంచర్ ఇంటెలిజెన్స్ నివేదిక ప్రకారం మెయిన్‌ల్యాండ్ చైనా నుంచి 64 శాతం తక్కువగా 37.7 కోట్ల డాలర్లు, హాంకాంగ్ నుంచి 75 శాతం తక్కువగా 57.5 కోట్ల డాలర్ల పెట్టుబడులు తరలి వచ్చాయి. కాగా.. చైనీస్ సంస్థలు దేశీయంగా ఇన్వెస్ట్ చేసేందుకు దాఖలు చేసిన 150 అప్లకేషన్లు పెండింగ్‌లో ఉన్నట్లు ఖైటాన్ అండ్ కో తెలియజేసింది. పెట్టుబడులు తగ్గడానికి ప్రధానంగా ప్రెస్ నోట్3 నిబంధనలు కారణమైనట్లు లా సంస్థ ఖైటాన్ అభిప్రాయపడింది. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు సంబంధించి ఏప్రిల్‌లో ప్రభుత్వం పీఎన్3ను ప్రవేశపెట్టినట్లు పేర్కొంది. ఈ నిబంధనల ప్రకారం భారత్‌తో సరిహద్దు కలిగిన విదేశీ సంస్థలు ప్రభుత్వ అనుమతితోనే ఇన్వెస్ట్ చేయవలసి ఉంటుందని తెలియజేసింది.

కొత్త ఆడి 4. జనవరి 5న విడుదల



న్యూఢిల్లీ, సాక్షి: కొత్త ఏడాది(2021)లో లగ్జరీ కార్ల విభాగం మరింత వేడెక్కనుంది. ఈ విభాగంలో ఆడి %ూ%4 సెడాన్ మార్కెట్లో విడుదల కానుంది. ఇప్పటికే రూ. 2 లక్షల టోకెన్ అడ్వాన్స్‌తో దేశీయంగా బుకింగ్స్ ప్రారంభమయ్యాయి. ఆడి డీలర్లు, అధికారిక వెబ్‌సైట్ ద్వారా బుకింగ్స్ ప్రారంభమయ్యాయి. జనవరి 5న ఆడి కొత్త %ూ%4 సెడాన్‌ను విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. 2 లీటర్ల పెట్రోల్ టీఎఫ్ఎస్ఐ ఇంజిన్‌తో రూపొందిన ఈ కారు వేరియంట్స్ రూ. 42-48 లక్షల ఎక్స్‌షోరూమ్ ధరలలో లభించనున్నట్లు ఆటో వర్గాలు తెలియజేశాయి. నిజానికి ఈ ఏడాది(2020)లో ఆడి పలు మోడళ్లను మార్కెట్లో ప్రవేశపెట్టింది. సెలబ్రేషన్, ఆర్ఎస్ %8, ఆర్ఎస్ 7 స్పోర్ట్‌బ్యాక్ మోడల్ కార్లతో సందడి చేసింది. ఎడ్జస్టబుల్ సీట్స్ కొత్త ఇంటీరియర్, ఎక్స్‌టీరియర్ డిజైన్లలో %ూ%4 రూపొందింది.ఎలక్ట్రికల్‌గా సర్దుబాటు చేసుకునేందుకు వీలయ్యే సీట్లు, 3 జోన్ క్లయిమేట్ కంట్రోల్, వర్చువల్ కాక్‌పిట్, యాంబియెంట్ లైటింగ్, వైర్‌లెస్ చార్జింగ్, సన్‌రూఫ్‌తోపాటు 8 ఎయిర్‌బ్యాగ్స్‌తో %ూ%4 సెడాన్ వెలువడనున్నట్లు ఆటో రంగ నిపుణులు భావిస్తున్నారు. గరిష్టంగా 190 బీహెచ్‌పీ పవర్‌ను అందుకోగల, 7స్పీడ్ డ్యూయల్ క్లచ్ ఆటోమాటిక్ ఫీచర్స్‌తో వెలువడనుంది. 7.3 సెకన్లలోనే 0-100 కిలోమీటర్ల వేగాన్నిఅందుకోగలదని అంచనా. కాగా.. లగ్జరీ సెడాన్ విభాగంలో మెర్సిడీస్ బెంజ్ %జ%-క్లాస్, బీఎండబ్ల్యూ 3 సిరీస్, జాగ్వార్ ఎక్స్ఈలతో %ూ%4 పోటీ పడగలదని ఆటో నిపుణులు పేర్కొన్నారు. కొత్తగా విడుదలకానున్న వోల్వో %ూ%60కు సైతం పోటీగా నిలిచే వీలున్నట్లు అభిప్రాయపడ్డారు.



సంవత్సరంలోపు శిశువుకు క్యారెట్ తో హెల్తీ ఫుడ్స్ తయారుచేయడం ఎలా

ఇంట్లో బేబీ ఫుడ్ తయారు చేయడం మీరు ఆహార అలెర్జీలు మరియు కల్తీ ప్రమాదాన్ని నివారించగల సులభమైన మార్గాలలో ఒకటి. మీ శిశువు ఆహారంలోకి వెళ్ళే పదార్థాల గురించి మీకు తెలిసినప్పుడు, అది మనస్సు నుండి తేలికగా లోడ్ అవుతుంది. మీ బిడ్డకు 6 నెలల వయస్సు వచ్చిన తర్వాత మీరు ఇంట్లో తయారుచేసే వంటకాలు పుష్కలంగా ఉన్నాయి. దానికి తోడు, మీ బిడ్డ నిటారుగా కూర్చుని వారి తలని నిలబెట్టుకోవడం చాలా ముఖ్యం. మీ బిడ్డకు ఒకేసారి ఒక ఆహారాన్ని ప్రయత్నించనివ్వండి, ఎందుకంటే మీ పిల్లలకి ఆహార అలెర్జీలు వంటి ఆహారంలో ఏమైనా సమస్యలు ఉన్నాయో లేదో అర్థం చేసుకోవడానికి ఇది సహాయపడుతుంది. మరియు ప్రతి కొత్త ఆహారం మధ్య మూడు నుండి ఐదు రోజులు వేచి ఉండండి. మరీ ముఖ్యంగా, మీ బిడ్డకు కొత్త ఆహార పదార్థాలను పరిచయం చేసే ముందు, మీ శిశువైద్యునితో మాట్లాడండి. మీ బిడ్డకు సమానంగా ఆరోగ్యకరమైన మరియు సురక్షితమైన క్యారెట్‌తో మేము కొన్ని బేబీ ఫుడ్ వంటకాలను సేకరించాము. మీ బిడ్డకు క్యారెట్లు సురక్షితంగా ఉన్నాయా? శిశువైద్యులు క్యారెట్ ను పిల్లలకు హెల్తీ ఫుడ్ గా సూచిస్తారుబీ తీపి రుచి మరియు శుద్ధి చేసిన క్యారెట్ల మృదువైన అనుగుణ్యత కారణంగా, అవి సాధారణంగా నాలుగు నుండి ఆరు నెలల వయస్సు వరకు బాగా ఆమోదించబడిన మొదటి శిశువు ఆహారాలలో ఒకటి. మీ బిడ్డకు ఘనమైన ఆహార పదార్థాలను పరిచయం చేయడానికి క్యారెట్లు ఉత్తమ మార్గం మరియు సులభంగా తయారు చేయవచ్చు. అద్భుతమైన పోషక విలువలు మరియు అలెర్జీల తక్కువ ప్రమాదం క్యారెట్ మీ శిశువుకు అనువైన ఆహారంగా చేస్తుంది. మీరు క్యారెట్లను ఆవిరి, ఉడకబెట్టడం, వేయించి మరియు కాల్చవచ్చు. క్యారెట్లో కొన్ని ప్రధాన ఆరోగ్య ప్రయోజనాలు క్రింది విధంగా ఉన్నాయి: రోగనిరోధక వ్యవస్థ పనితీరును మెరుగుపరచడంలో సహాయపడుతుంది కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది ఫైబర్ కు గొప్ప మూలం విటమిన్ ఎ యొక్క గొప్ప మూలం (ఆరు నెలల లోపు శిశువులకు రోజుకు 400 ఎంసిజి విటమిన్ ఎ అవసరం, మరియు ఆరు నెలల నుండి ఒక సంవత్సరం వయస్సు ఉన్న పిల్లలకు రోజుకు 500 ఎంసిజి అవసరం) చర్మం మరియు జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది బేబీ ఫుడ్ కోసం క్యారెట్లను ఎలా ఎంచుకోవాలి? మీ బిడ్డ కోసం క్యారెట్లు కొనేటప్పుడు, క్యారెట్లు దృఢంగా ఉన్నాయని, ఒకే రంగు (ప్రకాశవంతమైన నారింజ) మరియు శుభ్రంగా ఉండేలా చూసుకోండి. క్యారెట్లను కాండంతో లేదా రంధ్రాలతో ఉన్న వాటిని కొనకండి, ఎందుకంటే వాటికి తెగుళ్ళు ఉండవచ్చు. మీరు వ్యవసాయ-తాజా క్యారెట్లను సోర్స్ చేయగలిగితే, సూపర్‌మార్కెట్ల నుండి కొనడానికి బదులుగా అలా చేయండి - మార్కెట్లో లభించే క్యారెట్లలో అధిక స్థాయిలో నైట్రేట్లు ఉంటాయి, ఇవి శిశువుకు హాని కలిగిస్తాయి. క్యారెట్‌తో బేబీ ఫుడ్ వంటకాలు 1. క్యారెట్ గంజి కావలసినవి: ¼ క్యారెట్లు - 1 మీడియం ¼ ఏలకుల పొడి - ఒక చిటికెడు ¼ ఎండుద్రాక్ష- 1 టేబుల్ స్పూన్ ¼ ఖర్జూరం - 3 ¼ నీరు - అవసరమైన విధంగా ¼ నెయ్యి - 1/2 స్పూన్ ¼ పాలు / తల్లి పాలు -1/4 కప్పు ¼ పొడి బెల్లం లేదా బెల్లం సిరప్ - 1 స్పూన్ అవసరం అయితే తయారీ ఖర్జూరాలు మరియు ఎండుద్రాక్షలను మరియు నీటిలో 15 నిమిషాలు కడిగి నానబెట్టండి. క్యారెట్లను నీటిలో కడగండి మరియు పై తొక్కను తొలగించండి. క్యారెట్‌ను చిన్న ముక్కలుగా కోసి, ఆవిరి / పీడనం మృదువైనంత వరకు ఉడికించాలి. ¼ అప్పుడు, మృదువైన క్యారెట్లను నానబెట్టిన ఎండుద్రాక్షతో కలపండి మరియు కావలసిన స్థిరత్వం వచ్చే వరకు ఖర్జూరాలు. బాణలిలో నెయ్యి వేడి చేసి, ఏలకుల పొడి మరియు బెల్లం (అవసరం)అయితే వేసి, రెండు నిమిషాలు ఉడికించాలి. 3. ఆలివ్ నూనెతో క్యారెట్ కావలసినవి: ¼ క్యారెట్ - 2 ¼ ఆలివ్ ఆయిల్ - 1 టేబుల్ స్పూన్ తయారీ 4 425 డిగ్రీల ఎఫ్ వరకు వేడిచేసిన ఓవెన్. ఆలివ్ నూనెలో క్యారెట్లను ముక్కలను చేసి పెద్ద బేకింగ్ షీట్లో సమానంగా వ్యాప్తి చేయండి. 20 నిమిషాలు వేడిచేయండి. స్టౌ మీద నుండి తీసివేసి, బ్లెండర్‌కు జోడించే ముందు 10/15 సెకన్ల పాటు చల్లబరచండి. మొత్తబడే వరకు కలపండి. ?10,000 వేల కోట్ల జాక్‌పాట్‌కి పేరొందిన అమెరికన్ లాటరీ ఇండియాకి వచ్చింది ఈ హెయిర్ ఆయిల్‌తో ఏ వయస్సులోనైనా జుట్టును పెంచుకోండి! మీరు చిన్నపిల్లలకు మెత్తగా ఉండే ఆహారాన్ని అందివ్వాలి తుది గమనిక మీ బిడ్డకు ఘనమైన ఆహార పదార్థాలను పరిచయం చేయడానికి క్యారెట్లు ఉత్తమ మార్గం. ఈ వంటకాలు సులభంగా ఉడికించాలి మరియు సరళమైనవి మరియు మీకు మరియు మీ బిడ్డకు ఆహార సమయాన్ని ఆసక్తికరంగా మార్చడంలో సహాయపడతాయి.

ఈ అలవాట్లు మీకుంటే మీఆరోగ్యం మీ చేతుల్లో ఉన్నట్టే..



ఆరోగ్యకరమైన అలవాట్లు ఉంటే ఆరోగ్యం మీ వెంటే ఉంటుంది. జీవితంలో ముందుకు వెళ్ళాలంటే ఆరోగ్యకరమైన అలవాట్లు అలవర్చుకోవాల్సి ఉంటుంది. ఐతే ఇప్పటి వరకు మీకున్న అలవాట్లు మంచివా కావా అని తెలుసుకోండి. కింద ఇవ్వబడ్డ అలవాట్లు మీకున్నట్లయితే మీ ఆరోగ్యం మీ చేతుల్లో ఉన్నట్టే లెక్క.

చక్కెర తక్కువ

భారతదేశంలో చక్కెర వ్యాధిగ్రస్తులు రోజు రోజుకీ పెరిగిపోతున్నారు. అందుకే చక్కెర తక్కువ వాడాలి. రోజు వారి దినచర్యలో భాగంగా కాఫీ, కూల్ డ్రింక్స్ ఎక్కువగా తీసుకోవద్దు. ఇప్పటికే మీరు ఈ నియమాన్ని పాటిస్తుంటే మీరు సూపర్.

జంక్ ఫుడ్

ప్రాసెస్ చేసిన జంక్ ఫుడ్ అస్సలు ముట్టవద్దు. దీనివల్ల జంక్ ఫుడ్ తినడానికి అలవాటు పడిపోతుంటారు. అంతేకాదు అనారోగ్యం కూడా. మీకీ అలవాటు ఎప్పుడో కానీ లేదంటే మీ దారి సరిగ్గా ఉన్నట్టే.

చేప

చేపల్లో ప్రోటీన్లు ఎక్కువగా ఉంటాయి. మీ ఆహారంలో చేప భాగమయితే మీ ఆరోగ్యం బాగుంటుంది. సాల్మన్ వంటి చేప రకమైతే ఇంకా బాగుంటుంది.

నిద్రజి

రోజంతా అలసిపోయిన శరీరానికి విశ్రాంతి అవసరం. రోజులో కనీసం ఆరు నుండి ఎనిమిది గంటలు నిద్రపోతున్నారా? లేదంటే మీ ఆరోగ్యానికి ఇబ్బంది వాటిల్లే ప్రమాదం ఉంది. ఎంత పనిచేసారన్నది ఎంత ముఖ్యమో శరీరానికి విశ్రాంతి ఇవ్వడం కూడా అంతే ముఖ్యం.

మంచినీళ్ళు

శరీరానికి కావాల్సినన్ని నీళ్ళు తీసుకుంటున్నారా. ముఖ్యంగా భోజనానికి ముందు నీళ్ళు తాగడం మంచిది. శరీరం వేడి చేయడానికి ముఖ్య కారణాల్లో నీటి శాతం తగ్గడమే ప్రధమం. అందుకే ఎప్పుడూ నీటి విషయంలో పొరపాట్లు చేయవద్దు.

గ్యాస్ కారణంగా శరీరం ఉబ్బినట్లుగా అనిపిస్తుందా? ఐతే ఇలా చేయండి.

పొట్టలో గ్యాస్ పేరుకుపోవడం వల్ల శరీరం ఉబ్బినట్టుగా అనిపిస్తుంది. చాలా మందిలో ఇది కనిపిస్తుంది. ఐతే ఇలాంటప్పుడు తొందరగా ఆ ఉబ్బుని క్లియర్ చేసుకోవాలి. లేదంటే అనేక ఇతర వ్యాధులకి దారి తీసే అవకాశం ఉంటుంది.

ఆరోగ్యంగా లేరు అని చెప్పడానికి ఉబ్బు ఒక కారణం అవుతుంది. దీని నుండి బయటపడడానికి చాలా మార్గాలున్నాయి. వాటిల్లో ఆయుర్వేదంలో చెప్పబడిన అద్భుతమైన వైద్యం కూడా ఉంది. గ్యాస్ కారణంగా ఉబ్బుగా కనిపించడం నుండి బయటపడడానికి ఆయుర్వేదంలోని ఒకానొక మార్గం గురించి ఈ రోజు తెలుసుకుందాం.

ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా ఇంట్లో ఉన్న వస్తువులతో వైద్యం తయారు చేసుకునే విధానం మీకోసం.

అర టీ స్పూన్ వాముతో పాటు గోరువెచ్చని నీళ్ళు కలిపి భోజనం చేసిన 45నిమిషాల తర్వాత సేవించాలి.

ఒక రోజులో పూర్తిగా పూదీన నీళ్ళు మాత్రమే తాగాలి.

ఏలకులు నీళ్ళలో కలుపుకుని భోజనం చేసిన గంట తర్వాత తాగాలి.

జీలకర్ర, సోపు, ధన్యాల టీ తాగాలి. భోజనం ముందు కానీ తర్వాత కానీ తాగితే మంచిది.

భోజనం చేసిన వెంటనే నీళ్ళు ఎక్కువగా తాగవద్దు. అలాగే పరిమితికి మించి భోజనం చేయవద్దు. హెవీ ఫుడ్ జోలిక్ అస్సలు వెళ్ళవద్దు.

వీటిని అనుచరిస్తే శరీరంలో గ్యాస్ తగ్గి పొట్ట ఉబ్బుగా తయారవ్వదు. ఉబ్బుగా ఉన్న పొట్ట కూడా మామూలు స్థితికి వచ్చేస్తుంది. ఈ రోజుల్లో ఉబ్బు అనేది చాలా మందిని వేధిస్తున్న సమస్య. దాని నుండి ఎంత తొందరగా బయటపడితే అంత మంచిది. లేదంటే తీవ్ర ఇబ్బందులకి గురయ్యే ప్రమాదం ఉంది.





టాప్‌లో ఉన్న హీరోయిన్ రష్మిక



ఛలో సినిమాతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైంది కన్నడ భామ రష్మిక మందన్నా. ఆ తర్వాత గీత గోవిందం సినిమాతో మరో బ్లాక్ బాస్టర్ హిట్ ను ఖాతాలో వేసుకుంది. ఈ సినిమాతో టాప్ డైరెక్టర్ల దృష్టిని ఆకర్షించిన ఈ బ్యూటీ ఈ ఏడాది సూపర్ స్టార్ మహేశ్ బాబుతో సరిలేరు నీకెవ్వరు చిత్రంలో నటించి మంచి మార్కులు కొట్టేసింది. మరోవైపు నితిన్ తో కలిసి నటించిన భీష్మ సినిమా మంచి విజయం సాధించింది. 2020 ఏడాదిని కరోనా మహమ్మారి కుదిపేసిన విషయం తెలిసిందే. లక్కీగా లాక్ డౌన్ కు ముందే రెండు చిత్రాలు ఘనవిజయం సాధించాయి. అసలు సినిమాలే కరువైన 2020లో అందరి హీరోయిన్ల పరిస్థితి ఎలా ఉన్నా రష్మిక మాత్రం ఏడాదికి సరిపోయేంత సక్సెస్ ను అందుకుంది. ఈ భామ ప్రస్తుతం అల్లు అర్జున్ హీరోగా నటిస్తోన్న పుష్పలో హీరోయిన్ గా నటిస్తోంది. ఇక మరోవైపు ఇదే సంవత్సరం బాలీవుడ్ లోకి కూడా అడుగపెడుతూ తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సిద్దమైంది. సిద్దార్థ్ మల్హోత్రా లీడ్ రోల్ చేస్తున్న చిత్రంతో బాలీవుడ్ తెరంగేట్రం చేస్తోంది రష్మిక. మొత్తానికి ఈ ఏడాది బ్యాక్ టు బ్యాక్ హిట్స్ కొట్టి హీరోయిన్ ఆఫ్ ది ఇయర్ గా నిలిచింది రష్మిక. ఈ ఏడాది హి ఈజ్ సో క్యూట్ అంటూ రష్మిక డ్యాన్స్ చేసిన పాట సూపర్ హిట్టయింది. మరోవైపు మీకు అర్థం అవుతుందా అంటూ సరిలేరు నీకెవ్వరు చిత్రంలో చెప్పే డైలాగ్ మిమ్స్ సోషల్ మీడియాలో ఎక్కువగా వైరల్ అయింది.

త్రివిక్రమ్ కొత్త సినిమాలో ఉపేంద్ర ?



ప్రస్తుతం మంచి క్రేజ్ ఉన్న కాంబోలలో ఎన్టీఆర్ త్రివిక్రమ్ కాంబో కూడా కచ్చితంగా ఉంటుంది. అరవిందసమేతా సినిమాతో ఈ కాంబో బ్లాక్ బస్టర్ అందుకుంది. మళ్లీ ఇప్పుడు మరో సినిమాకు సిద్దమవుతుందని వార్తలు వస్తున్నాయి. ఈ కాంబో కోసం సినీ ప్రియులు అందరూ ఎదురు చూస్తున్నారు. వీరి కాంబోలో ఏదో మ్యాచ్ ఉందని మొదటి సినిమాతోనే నిరూపించారు. ఎన్టీఆర్ నటనకు త్రివిక్రమ్ డైలాగ్‌లు జోడి అయితే ఆ కిక్కే వేరని అభిమానులకు అర్థం అయింది. అందుకేనేమో మళ్లీ ఆ కాంబో కోసం పరితపిస్తున్నారు. కానీ ఎన్టీఆర్ తన నూతన సినిమా ఆర్ఆర్ఆర్‌తో బిజీగా ఉన్నాడు. ఈ సినిమా పూర్తయ్యాక త్రివిక్రమ్‌తో సినిమా చేయనున్నాడు. ఈ సినిమాను వచ్చే ఏడాది విడుదల చేయాలని ఆలోచిస్తున్నారు. దాంతో ఈ సినిమాకు 'అయినను పోయిరావలే హస్తినకు' అనే టైటిల్ ఖారారు చేశారు. మాటల మాంత్రికుడు ప్రస్తుతం ఈ సినిమా స్క్రిప్ట్ పనిమీదే ఉన్నాడు. ఈ సినిమాను హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై కళ్యాణ్ రామ్ ఈ సినిమా నిర్మిస్తున్నాడు. అయితే ఈ సినిమాలో ఎన్టీఆర్‌కు విలన్‌గా ఎవరు చేయనున్నారనేది ఇంకా తెలియదు. దాంతో ఈ సినిమాలో కన్నడ స్టార్ హీరో ఉపేంద్ర విలన్ పాత్ర పోషించనున్నట్లు వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. ఇంతకు ముందు త్రివిక్రమ్, బన్నీ కాంబోలో వచ్చిన సన్ ఆఫ్ సత్యమూర్తి సినిమాలో నెగిటివ్ పాత్రకు ఉపేంద్ర తన అద్భుత నటనను జోడించి ప్రాణం పోశాడు. అందుకే ఎన్టీఆర్ సినిమాలో కూడా ఉపేంద్ర నెగిట్ రోల్ చేస్తాడని సినీ వర్గాలు అంటున్నాయి. మరి ఇదెంతవరకు నిజమనేది తెలియాల్సి ఉంది.

ప్రభాస్‌కు జోడీగా సాయిపల్లవి



ప్రభాస్ నటించే పాన్ ఇండియా సినిమా సలార్‌లో హీరోయిన్‌గా సాయి పల్లవి నటించనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అయితే టాలీవుడ్‌లో కొన్ని కాంబినేషన్స్ ప్రేక్షకుల్లో ఆసక్తి రేకెత్తించినా కాస్త వింతగా అనిపిస్తాయి. అలాంటి కాంబోనే ఇటీవల వార్తల్లోకి వచ్చింది. ఈ వార్త రెబల్ స్టార్ ప్రభాస్‌కు సంబంధించి వచ్చింది. తన పక్కన సాయిపల్లవి పక్కాగా సూటవుతుందని, కాకపోతే కాస్త హైట్ ప్రాబ్లమ్ అవుతుందని ప్రభాస్ అన్న మాటలే ఈ వార్తకు దారితీశాయి. ఈ కాంబో సెట్ అవుతుందో లేదో కానీ సినీ వర్గాల్లో మాత్రం హాట్‌టాపిక్‌గా మారింది. అయితే ప్రభాస్ చేసిన వ్యాఖ్యలే ఇంతటి దుమారం లేపాయి. కానీ సలార్ దర్శకుడు ప్రశాంత్ నీల్ మాత్రం దీనిపైనే దృష్టి పెట్టాడు. దాంతో సలార్ సినిమాలో చేయబోయే ఇద్దరు హీరోయిన్‌లలో ఒకరిగా సాయిపల్లవిని తీసుకోనున్నాడట. ఇదే గనుక నిజమైతే సాయి పల్లవి నటించే మొదటి పాన్ ఇండియా చిత్రం సలార్ అవుతుంది. ప్రస్తుతం సాయిపల్లవి తెలుగులో వరుస సినిమాలు చేస్తూ బిజీగా ఉంది. అంతేకాకుండా అమ్మడు హీరోలకు కూడా ఫేవరేట్‌గా మారిందట. దాంతో అమ్మడు పారితోషికం కూడా పెంచేసింది. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ రీమేక్ చేయనున్న మలయాళ సినిమా కోసం సంప్రదిస్తే ఏకంగా రూ.2కోట్లు కోరిందట. అయితే ప్రభాస్ సరసన హైబ్రీడ్ పిల్ల చేస్తుందా లేదా అనేది ఇంకా తెలియాల్సి ఉంది.

ఆసీస్ జట్టులో భారీ మార్పులు



భారత్ చేతిలో ఓటమిపాలైన ఆస్ట్రేలియా తమ లోపాల్ని సరిదిద్దుకునే పనుల్ని వేగవంతం చేసింది. తొలి రెండు టెస్టుల్లో నిరాశపరిచిన ఓపెనర్ జో బర్న్స్‌ను జట్టు నుంచి తొలగించింది. బర్న్స్ అడిలైడ్ టెస్టులో 8, 51 పరుగులుబీ బాక్సింగ్ డే టెస్టులో 0, 4 పరుగులు చేశాడు. అయితే గాయాలతో జట్టుకు దూరమైన డేవిడ్ వార్నర్, విల్ పకోస్కీ, సీన్ అబాట్‌ను తిరిగి చివరి రెండు టెస్టులకు ఎంపికచేసింది.

వార్నర్ గాయం నుంచి వేగంగా కోలుకుంటున్నాడని, సిడ్నీ టెస్టులో బరిలోకి దిగడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నాడని ఆస్ట్రేలియా జట్టు సెలెక్టర్ ట్రెవర్ హోన్స్ తెలిపాడు. సీన్ అబాట్ ఫిట్‌నెస్ సాధించాడని, విల్‌కు కంకషన్ లక్షణాలు లేవని చెప్పాడు. ప్రాక్టీస్ మ్యాచ్‌ల్లో అబాట్, విల్ గాయపడగా, రెండో వన్డేలో వార్నర్ గాయపడి జట్టుకు దూరమైన సంగతి తెలిసిందే. టెస్టు సిరీస్ ఆరంభానికి ముందు వార్నర్-పకోస్కీ ఓపెనర్లుగా బరిలోకి దిగుతారని జోరుగా ప్రచారం సాగింది. కానీ వారిద్దరు గాయాలపాలవ్వడంతో మాథ్యూ వేడ్, బర్న్స్ ఇన్నింగ్స్‌ను ఆరంభించారు. కాగా, నాలుగు టెస్టుల సిరీస్‌లో భారత్, ఆస్ట్రేలియా చెరో విజయంతో సమంగా నిలిచారు. సిడ్నీ వేదికగా జనవరి 7న మూడో టెస్టు ప్రారంభం కానుంది.

ఆసీస్ జట్టు

డేవిడ్ వార్నర్, విల్ పకోస్కీ, మార్కస్ హారిస్, మాథ్యూ వేడ్, స్టీవ్ స్మిత్, లబుషేన్, ట్రేవిస్ హెడ్, హెన్రిక్స్, టిమ్ పైన్ (కెప్టెన్), కమిన్స్, గ్రీన్, సీన్ అబాట్, లైయన్, స్టార్క్, స్వెప్సన్, హేజిల్‌వుడ్, ప్యాటిన్సన్, మైకేల్ నెసర్

కెరీర్‌లో అశ్విన్ చేసినంతగా ఏ స్పిన్నర్ ఇబ్బందిపెట్టలేదు: స్టీవ్ స్మిత్



మెల్‌బోర్న్,డిసెంబర్30, ప్రజెంట్ జనరేషన్‌లో టాప్ క్రికెటర్లలో ఆస్ట్రేలియా బ్యాట్స్‌మన్ స్మీవ్ స్మిత్ ఒకరు. ప్రత్యర్థి జట్టు ధాటిని తట్టుకుంటూ నిలకడగా బ్యాటింగ్ చేయగల సమర్థుడు. స్మిత్‌కు రీసెంట్‌గా ఐసీసీ కూడా అరుదైన గౌరవం ఇచ్చింది. ఐసీసీ మెన్స్ టెస్ట్ క్రికెటర్ ఆఫ్ ద డికేడ్ పంపి గౌరవించింది. కానీ, టీమిండియాతో జరుగుతున్న టెస్టు సిరీస్‌లో అనుకున్నట్లుగా ఫలితం రాకపోగా నిరాశ తప్పడం లేదు. స్మిత్‌కు అశ్విన్ వేసిన బౌలింగ్‌తో 4ఇన్నింగ్స్‌లో కేవలం 10పరుగులు మాత్రమే చేసి రెండు సార్లు అవుట్ అయ్యాడు. అటువంటి స్టార్ బ్యాట్స్‌మన్ ఇన్నింగ్స్ మిస్ అవుతున్న ఆస్ట్రేలియాకు మూడో టెస్టులో తిరిగి ఫామ్‌లోకి రావాలని కోరుకుంటుంది. మెల్‌బౌర్న్ క్రికెట్ గ్రౌండ్ వేదికగా 8వికెట్ల తేడాతో ఓడిపోయిన ఆసీస్ 1-1తో సమంగా కొనసాగుతుంది. రెండు సార్లు రవిచంద్రన్ అశ్విన్ చేతిలో అవుట్ అవడంపై స్మిత్ మాట్లాడుతూ.. 'అశ్విన్ బౌలింగ్‌లో నేను అనుకున్న రేంజ్‌లో ఆడలేకపోయాను. రివర్స్ లో ఒత్తిడికి గురి చేద్దామని అనుకున్నా. నా కెరీర్ లో మరే స్పిన్నర్ నన్ను అంతగా ఇబ్బంది పెట్టలేదు. ఇంకొంచెం అగ్రెసివ్ గా ఆడి పరిస్థితులు మార్చాలనుకుంటున్నా' అని స్మిత్ అన్నాడు. 'ఇది రెండు వైపులా పదునున్న కత్తి. కానీ, దీనిని ఎదుర్కోవాలంటే నా ఆట మీద నాకు కాన్ఫిడెన్స్ ఉండాలి. అదే సమయంలో మిడిల్ లో ఆడేందుకు సమయం కోసం చూస్తున్నా. అది నాకు చాలా ముఖ్యం. ఈ ఏడాది వరకూ చూస్తే నేను మిడిల్ లో ఆడి ఎదుర్కొంది కేవలం 64బంతులు మాత్రమే' అని స్మిత్ చెప్పాడు. దాంతో పాటు అశ్విన్.. స్మిత్ వికెట్ తీయడం ఎంత ముఖ్యమో చెప్పాడు. 'అతణ్ని తప్పించడానికి తాము వేసుకున్న ప్లాన్స్ గురించి చెప్పాడు. ఆ ప్లాన్లను అమలుపరిచినందుకు అశ్విన్ హ్యాపీగా ఉన్నానని చెప్పుకొచ్చాడు. ఆస్ట్రేలియాను దెబ్బ తీయాలంటే స్మీవెన్ స్మిత్ ను అవుట్ చేయాలి. లేదంటే టాస్క్ కొండెక్కినట్లుగా ఉండేది. బ్యాటింగ్ లైనప్ అంతే స్ట్రాంగ్ గా కొనసాగేది' అని అశ్విన్ అంటున్నాడు.

అశ్విన్ దెబ్బకు ప్రపంచ రికార్డ్ బద్దలు..!!



మెల్‌బోర్న్,డిసెంబర్30(ఆర్ఎన్ఎ): ప్రస్తుతం ఉన్న టీమిండియా జట్టులో సీనియర్ ఆఫ్ స్పిన్నర్ ఎవరంటే రవిచేంద్రన్ అశ్విన్ అన్న సంగతి అందరికీ తెలిసిందే. అతని విభిన్న బౌలింగ్ శైలితో ప్రత్యర్థి బ్యాట్స్ మెన్స్ ను ముప్పు తిప్పలు పెడతాడు. ఇదిలా ఉండగా ఈ సీనియర్ స్పిన్నర్ ఆస్ట్రేలియా భారత్ మధ్య జరిగిన రెండో టెస్టు మ్యాచ్ ద్వారా ఒక ప్రపంచ రికార్డు నెలకొల్పాడు.టెస్ట్ క్రికెట్ లో ఎక్కువమంది లెఫ్ట్ హ్యాండ్ బ్యాట్స్ మెన్స్ ఔట్ చేసిన బౌలర్ గా రికార్డ్ సృష్టించాడు. టెస్టుల్లో ఇప్పటి వరకు ఉన్న శ్రీలంక స్పిన్నర్ ముత్తయ్య మురళీధరన్ రికార్డును బద్దలుకొట్టాడు. టెస్టు మ్యాచుల్లో ఎక్కువ మంది లెఫ్ట్ హ్యాండ్ బ్యాట్స్‌మెన్ల వికెట్లు తీసిన జాబితాలో మురళీధరన్ 191 వికెట్లతో అగ్రస్థానంలో ఉండగా. ఆ తర్వాత ఆసీస్ బౌలర్లు గ్లెన్ మెక్ గ్రాత్ 172, షేన్ వార్న్ 172తో నాలుగో స్థానంలో సంయుక్తంగా ఉండగా.. ఇండియా మాజీ కెప్టెన్ అనిల్ కుంబ్లే 167వికెట్లతో ఐదో స్థానంలో ఉన్నాడు. ఆసీస్ తో జరుగుతున్న టెస్ట్ సిరీస్ లో అశ్విన్ తన బౌలింగ్ తో మంచి ప్రదర్శన చేస్తున్నాడనే చెప్పాలి. అయితే రానున్న మిగిలిన రెండు టెస్ట్ మ్యాచ్ లలో అశ్విన్ ఎలా ఆడతాడో చూడాలి.

సిడ్నీ టెస్టులో రాణిస్తాం

ఆస్ట్రేలియా పేసర్ ప్యాట్ కమిన్స్



మెల్‌బోర్న్, మెల్బోర్న్ లో ఆస్ట్రేలియాతో జరిగిన బాక్సింగ్ డే టెస్ట్ లో టీమిండియా ఆస్ట్రేలియాను చిత్తుచేసి సంచలన విజయం సాధించిన విషయం తెలిసిందే...తొలి టెస్ట్ లో దారుణం ఓటమి చవి చుసిన టీమిండియా ఆ ఓటమి నుంచి వెంటనే కోలుకొని ఆస్ట్రేలియాను అన్ని రంగాలలో మట్టికరిపించింది...అయితే ఈ సిరీస్ లో ఆస్ట్రేలియా బాట్స్మెన్ స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేకపోతున్నారు..ముఖ్యంగా ఐసీసీ ర్యంకింగ్స్ లో నెంబర్ స్థానంలో ఉన్న స్మిత్ అత్యంత చెత్త ప్రదర్శన నమోదు చేసాడు. అయితే ప్రతీ ఆటగాడి కెరీర్‌లో ఎత్తుపల్లాలు సహజమని, తమ బ్యాట్స్‌మెన్ తిరిగి ఫాంలోకి వస్తారనే నమ్మకం ఉందని ఆస్ట్రేలియా పేసర్ ప్యాట్ కమిన్స్ అన్నాడు. తమపై ఎలాంటి ఒత్తిడి లేదని, సిడ్నీ టెస్టులో మెరుగ్గా రాణిస్తామని ధీమా వ్యక్తం చేశాడు. ఏడాది క్రితం తమ బ్యాటర్లు పాకిస్తాన్, న్యూజిలాండ్ జట్లను మట్టికరిపించారని, అదే ఉత్సాహంతో ముందుకు సాగుతామని చెప్పుకొచ్చాడు. పేలవ బ్యాటింగ్‌తో చతికిలపడి.. ఓ చెత్త రికార్డును నమోదు చేశారు. స్వదేశంలో జరిగిన ఓ టెస్టు మ్యాచ్‌లో ఆస్ట్రేలియా బ్యాట్స్‌మెన్ ఒక్కరు కూడా కనీసం అర్ధ సెంచరీ చేయకపోవడం 32 ఏళ్ల తర్వాత ఇదే తొలిసారి కావడం గమనార్హం

Printed, And Published BY, ABC News Time Broadcasting&Publications,Editor :M.S.ANAND RAO,PH.9700026263.RNI . TEL TEL/2019/12836,Allied Team (AT) Works Plot No.59.Asbestos Colony,Kukatpally,Hyderabad,500072,TELANGANA Email : Abhyudhayamdaily@gmail.com